ప్రజాశక్తి
బుధవారం 17 ఏప్రిల్ 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా

నామినేషన్ల కోసం

అన్ని ఏర్పాట్లూ పూర్తి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రారంభించడానికి అన్ని ఏర్పాట్లూ చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన ఆర్వో కార్యాలయాన్ని కలెక్టరేట్‌లో ఏర్పాటు చేశామన్నారు. పార్లమెంట్ నియోజకవర్గానికి నామినేషన్ వేసే అభ్యర్థులు సెక్యూరిటీ డిపాజిట్ కింద రూ.25 వేలు డిపాజిట్ చేయాల్సి ఉందన్నారు. బాపట్ల ఎస్సీ రిజర్వ్ కావడంతో ఎస్సీ అభ్యర్థులైతే 50 శాతమే డిపాజిట్ చేయడానికి ఎన్నికల కమిషన్ వెసులుబాటు కల్పించిందన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాలలో నామినేషన్ వేసే అభ్యర్థులు రూ.10 వేలు సెక్యూరిటీ డిపాజిట్ చేయాల్సి ఉందన్నారు. ఎస్సీ రిజర్వ్ నియోజకవర్గాలలో 50 శాతమే డిపాజిట్ ఉంటుందన్నారు. నామినేషన్ వేయడానికి వచ్చే అభ్యర్థి, తనతో పాటు మరో నలుగురికి మాత్రమే ఆర్వో వద్దకు అనుమతిస్తామన్నారు. ఉదయం 11 నుంచి సాయంత్రం మూడు గంటల వరకు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసుకోవచ్చన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేస్తున్నామని తెలిపారు. సి-విజిల్‌లో నమోదైన 270 ఫిర్యాదులను పరిశీలించి తక్షణమే చర్యలు తీసుకున్నామన్నారు. కోడ్ ఉల్లంఘించిన ఉద్యోగులు, వాలంటీర్లపై చర్యలు తీసుకున్నామన్నారు. ఎంసీసీ కింద నాలుగు కేసులు నమోదయ్యాయన్నారు. నామినేషన్ సమయంలో ఆర్ఓ కార్యాలయం వద్ద వీడియోలు, సీసీ కెమెరాల నిఘా ఉంటుందని వివరించారు. నామినేషన్ దాఖలు చేసే ప్రతి అభ్యర్థి ప్రపోజర్ పేరు ఓటరు జాబితాలో ఉందా లేదా పరిశీలించుకోవాలన్నారు. నామినేషన్ ప్రక్రియపై ▶ 2లో

ప్రజాసమస్యల ప్రస్తావనేదీ?

- ఎన్నికల సమయాల్లో ఇచ్చిన హామీల అమలేదీ?
- డబ్బు, ప్రలోభాలు, సామాజికం, అధికారమే అంతిమ ఎజెండాలు

వెలిగొండ ప్రాజెక్టు (ఫైల్)

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

రాష్ట్రం చీలాక ఇప్పుడు జరిగే ఎన్నికలు రెండోవి. గత రెండు ఎన్నికల సమయాల్లో జనానికి పార్టీలు వాగ్దాన రూపంలో ఇచ్చిన హామీలు ఇప్పటికీ ఎండమావిగానే మారాయి. అధికారంలో ఉన్నప్పుడు వాటిపై ఏ మాత్రం దృష్టి పెట్టిన దాఖలాల్లేవు. ఇప్పుడు వాటి ప్రస్తావన కూడా లేకుండా పోయింది. అయితే ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడానికి మాత్రం ముందున్నారు. తెలుగుదేశం, వైసిపి ప్రభుత్వాల హయాంలో ఏం జరిగింది? ఏం జరగలేదన్నదే ఇప్పుడు కీలకంగా మారింది. అన్ని సమస్యలూ దాదాపుగా మరుగునపడ్డాయి. కారణం ఎన్నికల సమయాల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడమే.. ఇది రెండు పార్టీలకూ వర్తిస్తోంది.

ప్రభుత్వ ప్రాధాన్యతల రీత్యా స్థానిక సమస్యలకు ప్రాధాన్యత లేకుండా చేశారు. అరకొరగానే నిధులు కేటాయింపులు చేశారు. ఏ ఒక్కటీ పూర్తి కాలేదు. కీలకమైన వెలుగొండ ప్రాజెక్టునూ వదిలేశారు. పనులు పూర్తి చేయకుండానే పునరావాసం కల్పించకుండానే ఎన్నికల కోసం ప్రారంభించారనే విమర్శలు పాలకపక్షంపై ఉన్నాయి. ఇదే ఇప్పుడు ఎన్నికల్లోనూ ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడానికి దోహదపడుతోంది. అధికారం కోసం డబ్బు, ప్రలోభాలు, సామాజిక అంశాలను ముందుకు తెచ్చారు. అధికారమే అంతిమ ఎజెండాగా పార్టీల నడక సాగుతోంది. అభివృద్ధి కుంటుపడింది. ఏ సమస్య కూడా ఇప్పుడు జనంలో ఎజెండాగా కనిపించడం లేదు. అందుకు ప్రధాన పార్టీల పోకడే కారణంగా భావించక తప్పదు.

తెలుగుదేశం హయాంలో..

రాష్ట్రం చీలాక జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం గెలిచింది. రాజధాని అమరావతి ప్రకటనతో పాటు జిల్లాలకు కొన్ని ప్రాజెక్టులూ ▶ 2లో

ఒంగోలులో కాగడాల ప్రదర్శనలో ఇండియా వేదిక నాయకులు

ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించండి

ఒంగోలులో కాగడాల ప్రదర్శన ▲ 8లో

కొత్తపట్నంలో మాట్లాడుతున్న చెవిరెడ్డి భాస్కరరెడ్డి

ఆదరించండి..అభివృద్ధి చేస్తాం..

వైసిపి ఒంగోలు ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు చెవిరెడ్డి, బాలినేని ▲ 8లో

కానిస్టేబుల్ ఉద్యోగానికి రాజీనామా చేసి మరీ..

సివిల్స్‌లో సత్తా చాటారు..

- శింగరాయకొండ వాసికి 780వ ర్యాంక్
- చిన్నతనంలోనే తల్లిదండ్రుల మరణం
- నాయనమ్మ దగ్గర చదువు
- పట్టుదలతో చదివి ప్రతిభ చాటిన యువకుడు

ఉదయ్ కృష్ణారెడ్డి

ప్రజాశక్తి-శింగరాయకొండ

చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయి నాయనమ్మ వద్ద పెరిగి చదివి కానిస్టేబుల్ అయ్యారు. ఎలాగైనా ఐఏఎస్ సాధించాలన్న లక్ష్యంతో కానిస్టేబుల్ ఉద్యోగానికి సైతం రాజీనామా చేసి హైదరాబాద్ వెళ్లి కోచింగ్ తీసుకున్నారు. మంగళవారం విడుదలైన సివిల్స్ ఫలితాల్లో 780 ర్యాంకు సాధించి సత్తా చాటారు మండలంలోని ఊళ్ల గ్రామ వాసి ములగాని ఉదయ్ కృష్ణారెడ్డి.

ఉదయ్ కృష్ణారెడ్డి తల్లిదండ్రులు చిన్నతనంలోనే మరణించారు. ఆ తర్వాత నాయనమ్మ రమణమ్మ వద్ద ఉదయ్ కృష్ణారెడ్డితో పాటు అతని తమ్ముడు ప్రణయ్ చదువుకున్నారు. 2012లో ఉదయ్ కృష్ణారెడ్డి కానిస్టేబుల్ ఉద్యోగానికి సెలక్ట్ అయ్యారు. గుడ్లూరు పోలీస్ స్టేషన్లో పనిచేస్తూ రామాయపట్నం మెరైన్ కానిస్టేబుల్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత 2019 సంవత్సరంలో మంచి ఉద్యోగం సాధించాలన్న టార్గెట్‌తో 2019లో కానిస్టేబుల్ ఉద్యోగానికి రాజీనామా చేసి.. హైదరాబాద్‌కి వెళ్లి కోచింగ్ తీసుకున్నారు. మొదటిసారి ఫైనల్‌కు వచ్చి తొమ్మిది మార్కులతో వెనకడుగు వేశారు. మరో రెండు సార్లు అదే పరిస్థితి కొనసాగింది. నాలుగోసారి సివిల్స్‌లో 780 ర్యాంకు సాధించి విజయం సాధించాడు. అయితే 786 ర్యాంకుకి ఐఆర్ఎస్ వస్తుందని తన లక్ష్యం ఐఏఎస్ అని, మరోసారి సివిల్స్ రాయటానికి సిద్ధమని ఉదయ్ కృష్ణారెడ్డి తెలిపారు.

'కోచింగ్' లేకుండానే..

873వ ర్యాంక్..

అద్దంకి యువకుడు రాహుల్ ప్రతిభ

రాహుల్

ప్రజాశక్తి-అద్దంకి

సివిల్ సర్వీస్ మెయిన్ ఎగ్జామ్ ఫలితాలలో అద్దంకి, శ్రీ నగర్ కాలనీకి చెందిన జగన్నాథం బాబురావు, ప్రభావతి కుమారుడైన రాహుల్ సివిల్ 873వ ర్యాంకు సాధించారు. ఈయన ఏ కోచింగ్ సెంటర్లోనూ కోచింగ్ తీసుకోకుండా సొంతంగా ఎగ్జామ్‌కి ప్రిపేర్ అయ్యారని తల్లిదండ్రులు తెలిపారు. రాహుల్ ఒకటి నుంచి ఐదో తరగతి వరకు అద్దంకిలోని సెయింట్ జోసెఫ్ స్కూల్‌లో, 6, 7 తరగతులు భాష్యం స్కూల్‌లో, 8, 9, 10 తరగతులు గుంటూరు భాష్యం స్కూల్‌లో, ఇంటర్మీడియట్ విజయవాడలోని శ్రీ చైతన్య కాలేజ్‌లో, బీటెక్ ఐఐటి మద్రాస్‌లో చదివారు. ఫస్ట్ అటెంప్ట్‌లోనే ఐపీఎస్‌కి సెలక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా రాహుల్‌కి తల్లిదండ్రులతో పాటు బంధుమిత్రులు అభినందనలు తెలిపారు.

గిద్దలూరును అభివృద్ధి చేసే బాధ్యత అశోక్‌రెడ్డిదే

ప్రజాశక్తి-గిద్దలూరు

గిద్దలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే బాధ్యత అశోక్‌రెడ్డి దేనని ఆయన సతీమణి పుష్పలీల ప్రజలకు తెలియజేశారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు పట్టణంలోని 14వ వార్డు, పిఆర్ కాలనీ, అర్బన్ కాలనీలలో ఇంటింటికీ తిరిగి టిడిపి, జనసేన, బిజెపి మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. నాడు తెలుగుదేశం హయాంలో పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం గుండ్లమోటు నుంచి పైపులైను ద్వారా ప్రతి ఇంటికి మంచినీటి సరఫరా చేసినట్లు తెలిపారు. నేటికీ అక్కడి నుంచే పట్టణంలో నీటి సరఫరా జరుగుతుందని అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఒక్క అభివృద్ధి కార్యక్రమమూ జరగలేదని అన్నారు. వేసవికాలంలో పట్టణంలో ప్రజలు తాగునీటి సమస్యలతో రోడ్ల పైకి వచ్చి నీటి కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. పట్టణ ప్రజలంతా ఈ పరిస్థితులను గమనించి నాడు జరిగిన అభివృద్ధిని గుర్తు చేసుకొని, ప్రజా సమస్యలను పరిష్కరించే నాయకుడు స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉండే అశోక్‌రెడ్డికి మద్దతుగా నిలవాలని అన్నారు. గిద్దలూరు పట్టణ ప్రజలంతా మే 13న జరిగే ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ముత్తుముల అశోక్‌రెడ్డికి, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాగుంట శ్రీనివాసరెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారంలో పాల్గొన్న ముత్తుముల పుష్పలీల

ప్రజాసమస్యల ప్రస్తావనేదీ.?

(మొదటిపేజీ తరువాయి)

ప్రకటించారు. వాటిని పరిశీలిస్తే అతీగతీ లేదు. వెలుగొండ ప్రాజెక్టును ఏడాదిలో పూర్తిచేస్తామని చెప్పారు. దాని గురించి చెప్పాల్సిన పనిలేదు. ఏటా చెబుతూనే ఐదేళ్లూ వదిలేశారు. రామాయపట్నం పోర్టుకు అప్పట్లో అంటే ఎన్నికలకు ముందు శంకుస్థాపన చేయగా.. ఇప్పుడు వైసిపి ప్రభుత్వం చేపట్టింది. పేపరు పరిశ్రమ రాలేదు. దొనకొండ వద్ద పరిశ్రమల కేంద్రం ప్రకటించారు. ఇదీ ముందుకు సాగలేదు. కనిగిరి వద్ద పారిశ్రామిక ఉత్పత్తుల కేంద్రం యుపిఏ హయాంలోనే ప్రకటించారు. ఇది కూడా కాగితాలకే పరిమితమైంది. ట్రిపుల్‌ఐటీ కాలేజీ ప్రకటించారు. ఇది అద్దె భవనాల్లో నడుస్తోంది. పామూరు వద్ద శంకుస్థాపన కూడా చేశారు. దీనిపైనా గందరగోళం కొనసాగుతోంది. వైసిపి ప్రభుత్వం కూడా దీన్ని వదిలేసింది. జిల్లాకో విమానాశ్రయం, డ్రైవింగు స్కూలు, ఆక్వా పరిశోధనా కేంద్రం, మైనింగు యూనివర్శిటీ, ప్రకాశం యూనివర్శిటీ వంటివి ఎండమావులుగా మారాయి. ఏ ఒక్కటీ ముందుకు సాగలేదు. ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని హామీలూ పెండింగులోనే ఉన్నాయి. తాగునీటి పథకాలూ ముందుకు సాగలేదు. ఇంటింటికీ కుళాయి పథకాలు పూర్తిగా అమలు చేయలేకపోయారు.

వైసిపి హయాంలోనూ ఇదే పరిస్థితి..

ప్రతిపక్షనేతగా పాదయాత్రలో వైఎస్ జగన్ అనేక హామీలు ఇచ్చారు. ప్రతి ఊరిలోనూ ఆయన ఇవ్వని హామీలేదు. ఇప్పుడు ఆయన ప్రసంగంలో 2014లో చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఊరూరా చెబుతున్నారు.ఆయన ఇచ్చిన హామీలు అమలు చూస్తే ఒక సంక్షేమ పథకాలు తప్ప జిల్లా అభివృద్ధికి ఏమీ కనిపించడం లేదు. కొనకొనమిట్ల మండలంలోకి వచ్చినప్పుడు వెలుగొండను ఏడాదిలో పూర్తిచేస్తామని ప్రకటించారు. ఐదేళ్లూ ఇలాగే చెబుతూ ఇటీవల దాన్ని ప్రారంభించారు. పనులు కాలేదు. పునరావాసం లేదు. నిర్వాసితులకు ప్యాకేజీలు జూన్‌లో ఇస్తామన్నారు. అంటే అధికారంలోకి వచ్చాకే. ఇలా ఎక్కడైనా చేస్తారా? అందుకే అక్కడున్న అభ్యర్థులు ఎవరూ గెలవరనే భయంతోనే తారుమారు చేశారు. స్థానాలు మార్చారు. పాదయాత్రలో పొన్నలూరులో పొగాకు రైతులకు అనేక హామీలు ఇచ్చారు. రైతులు ఆత్మహత్యలు చేసుకోకుండా నిధి ఏర్పాటు, శీతలీకరణ కేంద్రాలు నిర్మిస్తామన్నారు. ఎక్కడా నిర్మించలేదు. పొదిలి ప్రాంతంలో తాగునీటి సమస్యకు సమ్మర్‌స్టోరేజీ ట్యాంకు నిర్మాణానికి హామీలు ఇచ్చారు. ఇదీ ముందుకు సాగలేదు. పొదిలికి ఇప్పటికీ తాగునీరు లేక ఇటీవల ఖాళీ బిందెలతో రోడ్లెక్కుతున్నారు. ఇళ్ల ముందు పెద్దపెద్ద డబ్బాలు పెట్టుకొని ట్యాంకర్ల కోసం నిత్యం ఎదురుచూస్తున్నారు. జిల్లా డెయిరీని కాపాడతామని, రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక జిల్లా డెయిరీని మూసేశారు. పాల సేకరణను అమూల్‌కు అప్పగించి ఉద్యోగులను ఇంటికి పంపారు. వందల కోట్ల ఆస్తులకు రక్షణ లేకుండా పోయింది. తాళ్లూరు మండలంలో మొగిలిగుండాల రిజర్వాయర్ హామీ అమలు కాలేదు. సంగమేశ్వర ప్రాజెక్టు పూర్తి చేస్తామన్నారు. మధ్యలోనే ఆగిపోయింది. సుబాబుల్, జామాయిల్ రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామన్నారు. ఇప్పటికీ అతీగతీ లేదు. ఫ్లోరైడ్ సమస్యకూ పరిష్కారం లేదు. దీని పరిష్కారం కోసం ఫ్లోరిన్ పీడిత ప్రాంతాల్లో ఇంటింటికీ వెలుగొండ నీరు ఇస్తామనే హామీ అమలు కాలేదు. మార్కాపురం, దోర్నాలలో సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణం పనులు అసంపూర్తిగానే ఉంది. నిధుల సమస్యతో ముందుకు సాగడం లేదు. వీటితో పాటు గత ప్రభుత్వ హయాంలో ప్రకటించిన వాటిని పూర్తిగా పక్కనబెట్టేశారు. దీంతో కీలకమైన అన్ని ప్రాజెక్టులూ మరుగునపడ్డాయి. చివరికి రెండేళ్ల క్రితం తెగిపోయిన గుండ్లకమ్మ గేట్లకూ మరమ్మతులు చేపట్టలేని స్థితిలో ప్రభుత్వం ఉంది.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-చీరాల: ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన హక్కు అని, దానిని సక్రమంగా వినియోగించుకొని మీ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలని డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్, స్వీప్ నోడల్ అధికారి వై పిచ్చిరెడ్డి అన్నారు. మంగళవారం వాడరేవులో స్వీప్ ఓటుహక్కుపై అవగాహన నిర్వహించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ నోడల్ అధికారులు వెంకటరావు, శోభన్‌బాబు, ఎపిఎం సుబ్బారావు, స్వాతి పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-చీరాల: 108 వాహనాల్లో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ అండ్ పైలట్ / డ్రైవర్, తల్లీ బిడ్డ ఎక్స్‌ప్రెస్ డ్రైవర్ల పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బాపట్ల జిల్లా మేనేజర్ పి బాలకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈఎంటికు కనీస అర్హత జిఎన్ఎం, బీఎస్సీ లైఫ్ సైన్సెస్, బిఫార్మసీ, బీఎస్సీ నర్సింగ్ తదితర కోర్సులు పూర్తి చేసిఉండాలన్నారు. పైలట్‌కు 10వ తరగతి ఉత్తీర్ణత, హెవీ లైసెన్స్, 35 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు కలిగి ఉండాలన్నారు. ఇంగ్లీష్ చదవడం, రాయడం తెలిసి ఉండాలి. అర్హులైన వారు ఈ నెల 19వ తేదీ లోపు 108 కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 8309530078, 8885107040 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

18 నుంచి ఎన్నికల నామినేషన్ల స్వీకరణ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఈ నెల 18వ తేదీ నుంచి ఎన్నికల నామినేషన్లు స్వీకరిస్తామని యర్రగొండపాలెం నియోజకవర్గ ఎన్నికల అధికారి డాక్టర్ పి శ్రీలేఖ తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ యర్రగొండపాలెం లోని ఎన్నికల అధికారి కార్యాలయంలో ఈ నెల 18వ తేదీ నుంచి 25వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. 26న నామినేషన్లను పరిశీలిస్తామని అన్నారు. 29వ తేదీ సాయంత్రం 3 గంటల లోపు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని చెప్పారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఎన్నికల అధికారి కార్యాలయ ప్రాంగణంలో ముందస్తు చర్యల్లో భాగంగా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

మాట్లాడుతున్న డాక్టర్ శ్రీలేఖ

నామినేషన్ల కోసం.. అన్ని ఏర్పాట్లూ పూర్తి

(మొదటిపేజీ తరువాయి)

సందేహాలు నివత్తి చేసుకోవడానికి కలెక్టరేట్‌లోని డిఆర్‌ఓను సంప్రదించాలన్నారు. నామినేషన్ ప్రక్రియ తదుపరి అభ్యర్థులు తమకు ఏజెంట్లు నియమించుకోవచ్చన్నారు.

జిల్లా సరిహద్దులలో 24 గంటల పాటు పనిచేసే నిరంతరం నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశామని జిల్లా ఎన్నికల అధికారి చెప్పారు. జిల్లాలో 54 ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ లు పనిచేస్తున్నాయని, వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేశామన్నారు. 12 చెక్ పోస్టుల వద్ద స్టాటిస్టికల్ సర్వేలెన్స్ టీములు రేపటి నుంచి పనిచేస్తాయన్నారు. కోడ్ వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు నగదు, మద్యం, వెండి, బంగారం, ఇతర కానుకల రూపంలో ఓటర్లను ప్రలోభ పెట్టడానికి ఇచ్చే బహుమతులను సీజ్ చేయగా వాటి విలువ రూ.2.72 కోట్లు ఉందన్నారు. యంత్రాంగం సమర్థంగా పనిచేస్తుందని వివరించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్య, మల్లేశ్వరి, బిజెపి నాయకులు కెవి రామకష్ణ, బి ఎస్ పి నాయకులు కె.కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు డి.రవి, సిపిఎం నాయకులు శరత్, వైసిపి నాయకులు ఐ మాల్యాద్రి, టిడిపి నాయకులు ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME & DOB

I, **HUSSEBE SYED** Mother of **KASIM SYED** Resident of House No. 8-24, Ahamed Nagar, Ardhaveedu Village & Post, Ardhaveedu Mandal, Prakasam District, Andhra Pradesh- 523335. Changed my Name from **HUSSEBE SYED** to **TURAKAPALLI CHINNA HUSSAIN BI SYED** and Date of Birth from **01-07-1957 to 01-05-1952** Vide Affadavit No. **IN-AP79349051555766W & IN-AP79347391739362W** Dated 15-04-2024 before **Mr Avireni Kesava Rao** (Notary, Giddalur, Prakasam Dist, A.P.)

IN THE COURT OF THE HON'BLE CHIEF JUDGE-CUM-MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL. CITY CIVIL COURT AT :: HYDERABAD

Transfer OP.NO. 159 OF 2023

Between:
Sri. Paruchuri Balaji & another
... Petitioner / Claimant
AND
Sri D. Sri Ramulu & others
...Respondents

To
(R-15)
M/s Navatha Constructions Corporation
At 9-33/33, Lingala Complex,
Dilsukh nagar, Hyderabad,
Rep. by its Managing Partner
Sri. A. Ramesh Kumar S/o. Venkata Subbaiah R/o. H.No.10-88, Gaddiannaram, Dilsukhnagar, Hyderabad,
R/o. Thatha Builders, Ongole, Prakasam District, A.P.

NOTICE

Take Notice that the above Claimant filed above Transfer O.P. for compensation against you. The case is posted to 02-05-2024 for your appearance. Hence appear before the above said court on **02-05-2024** at **10.30** a.m. or else the matter will be decided as per law.

(BY ORDER OF THE COURT)

C.S. CHOUDARY,
M.A., B.L.,
Advocate
H.No.13-6-439/1/A/29, Balaji Nagar,
Gudimalkapur, Hyderabad- 500 028

GENERAL NOTICE
IN THE COURT OF THE PRL, SENIOR CIVIL JUDGE :: BAPATLA
I.P.No.9/2024.

Between:-
Syed Latheef. ..... Petitioner.
and
1. Shaik Mastan Vali,
2. Shaik Chinni,
3. Shaik Baji,
4. Shaik Mahamad Haneef,
5. Matcha Srinu,
6. Gona Anil,
7. Mediboina Issak Reddy,
8. Shaik Durga Vali,
9. Shaik Sattar Vali,
10. Meenapati Syam Sunder,
11. Shaik Irfan,
12. Bajaj Finance, Chirala Branch,
13. Shaik Babu,
14. Yarlagadda Venkateswara Rao.
15. Official Receiver, Guntur.
.... Respondents.

To
Respondents i.e.

1. 1st Respondent is Shaik Mastan Vali, C/o.Rasoola, Muslim, Aged about 46 years, R/o. D.No.PB/90, Vedullapalli Village, Bapatla Mandal, Bapatla District.
2. 2nd Respondent is Shaik Chinni, S/o.Shaik Khadar, Muslim, aged about 30 years, R/o. Stuvartpuram, Opp. Sri Rama Theater, Bapatla Mandal, Bapatla District.
3. 3rd Respodnent is Shaik Baji,S/o. Haneef, Muslim, aged about 50 years, R/0. Vedullapalli village, Bapatla Mandal & District.
4. 4th Respondent is Shaik Mahamad Haneef, R/o. Door No. 1-91/9, Vedullapalli Village, Near Maszid, Bapatla Mandal & District.
5. 5th Respondent is Macha Srinu, S/o. Yedukondalu, Hindu, aged about 30 years, R/ o. Vedullapalli Kothapalem, Bapatla Mandal and District.
6. 6th Respondent is Gona Anil, S/o. Poul, R/o. Poul Chicken Centre, Karlapalem Mandal, Bapatla District.
7. 7th Respondent is Mediboina Issak Reddy, R/o Vedullapalli, Kothapalem Village, Bapatla Mandal and District.
8. 8th Respondent is Shaik Durga Vali, R/o. D.No.2-104-2, Vivekananda Nagar, Kothapet, Vetapalem Villae, Chirala Mandal, Bapatla Dstrict,
9. 9th Respondent is Shaik Sattar Vali, R/o. Near Railway Gate, Vedullapalli, Kothapalem Village, Bapatla Mandal & Dstrict.
10. 10th Respondent is Meenapati Syam Sunder, R/o. Opp. Srirama Old Theatre, Stuvartpuram, Bapatla Mandal & District.
11. 11th Respondent is Shaik Irfan, C/o. Harika Chicken Cetnre, Yazali Village, Karlapalem Mandal, Bapatla District.
12. 12th Respondent is the Branch Manager, Bajaj Finance Ltd., Chirala, R/o. Munthavari Centre, Chirala Town & Mandal, Bapatla District.
13. 13th Respondent is Shaik Babu, R/o. Door No.PB-91, Vedullapalli, Near Maszid, Muslim Bazar, Bapatla Mandal & District.
14. 14th Respondent is Yarlagadda venkateswara Rao, S/o. Hanumtha Rao, R/o. Railpet, Bapatla Town & Mandal & District.
15. The Official Receiver, Guntur District Judge's Compound, Guntur.

The above numbered I.P. was filed by the Petitioner to declare him as Insolvent before the above Hon'ble Court. The Hon'ble Court ordered to publish the General Notice in News Paper i.e. Praja Sakthi that if any person have any objection with regard to the above I.P. they may attend before the Hon'ble Court in person or through an Advocate on 02.05.2024 at 10.30 AM. Otherwise, the Petition will be decide against you indirectly.

Adjournment Date: 02.05.2024.

With the orders of the Hon'ble Court.

N.KRISHNA, B.Com., B.L.,
Advocate for Petitioner,
PONNUR, Cell: 9347327392.

ప్రజాశక్తి
బుధవారం 17 ఏప్రిల్ 2024

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-శింగరాయకొండ

టంగుటూరులోని శ్రీ చైతన్య స్కూల్ వద్ద అగ్నిమాపక వారోత్సవాలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా టంగుటూరు అగ్ని మాపక కేంద్రం అధికారి ఎ. రమణారెడ్డి అగ్నిమాపక వారోత్సవాల గురించి విద్యార్థులకు వివరించారు. అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. వివరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్.బంగారుబాబు, బి.పాల్, డి.వెంకటేశ్వర్లు, పి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కొండపి : అగ్ని ప్రమాదాలను ధైర్యంగా ఎదుర్కోవాలని కొండపి అగ్నిమాపక కేంద్రం ఇన్‌ఛార్జి అధికారి వెంకటరావు తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని దాసిరెడ్డి పాలెంలో ప్రజలకు అగ్ని ప్రమాదాలపై నివారణపై అవగాహన కల్పించారు. గృహాల్లో గ్యాస్ లీకేజీ కారణంగా ప్రమాదాలు జరుగుతుంతాయమని తెలిపారు. ఆ సమయంలో సిలిండర్‌ను ప్రక్కకు లాగి గాలి చొరబడకుండా తడిపిన మొద్దు పస్త్రంగాని, గోనే పట్టలు కప్పితే మంటలు ఆరిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో దాసిరెడ్డిపాలెం గ్రామస్తులు, అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

జయమ్మకు డాక్టర్ ఉగ్ర నివాళి

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

సిఎస్‌పురం మాజీ వైస్ ఎంపిపి, పేదగోగులపల్లి గ్రామానికి చెందిన పునుగుపాటి జయమ్మ (80) అనారోగ్యంతో సోమవారం సాయంత్రం మతి చెందింది. ఈ విషయం గురించి తెలుసుకున్న టిడిపి కనిగిరి నియోజక వర్గ అభ్యర్థి ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి మంగళవారం జయమ్మ మత దేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. ఆమె కుమారుడు పునుగుపాటి రవికుమార్‌ను పరామర్శించి సంతాపం తెలిపారు. నివాళులర్పించిన వారిలో టిడిపి మండల అధ్యక్షుడు బొమ్మానబోయిన వెంకటేశ్వర్లు, ఎన్‌సి. మాలకొండయ్య, మన్నెపల్లి శ్రీను, బొబ్బురి రమేష్, కంచర్ల సత్యం ఉన్నారు.

నివాళులర్పిస్తున్న డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి

బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-పిసిపల్లి

మండల పరిధిలోని నేరేడుపల్లిలో ప్రమాద వశాత్తు గ్యాస్ సిలిండర్ లీక్ కావడంతో మంటలు చెలరేగిన ఘటనలో గుండాబత్తిన చైతన్య, మాల కొండయ్యల అనే వారికి చెందిన రెండు పూరిళ్లు దగ్ధమయ్యాయి. చైతన్య కుమార్తె లావన్య ఇటీవల 10వ తరగతి పరీక్షలు రాసింది. విషయం తెలుసుకున్న నేరేడుపల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు టి.అంజినిదేవి, ఉపాధ్యాయులు బాధిత కుటుంబానికి రూ.2500 నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిసిపల్లి ఎంఇఒలు జి.సంజీవ్, ఆర్.శ్రీనివాసులు, యుటిఎఫ్ నాయకులు గౌస్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న ఉపాధ్యాయులు

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి -కనిగిరి

వేసవి నేపథ్యంలో మానవతా సంస్థ, కనిగిరి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్థానిక పామూరు బస్టాండు సెంటర్ మంగళవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ రంగారావు, దాత వాగిచెర్ల వెంకటేశ్వర్లు ఈ చలి వేంద్రాన్ని ప్రారం భించారు.ఈ సందర్భంగా 400 మందికి మజ్జిగ పంపిణీ చేశారు. వేసవి నేపథ్యంలో బాటసారుల దాహార్తి తీర్చాలని సంకల్పంతో చలివేంద్రాన్ని ప్రారంభించినట్లు మానవతా చైర్మన్ సోమిశెట్టి శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మాంటిసోరి పిచ్చిరెడ్డి, కార్యదర్శి ఉమాకాంత్, రీజనల్ చైర్మన్ ముక్కు బాలకష్ణ రెడ్డి. సంయుక్త కార్యదర్శి కె.బాబూరావు, డైరెక్టర్స్ బొగ్గరపు శ్రీనివాస్, తాళ్లూరు వెంకటేశ్వర్లు, పసుపులేటి వాణి, ఆర్‌ఎంపి వైద్యులు పచ్చగా చంద్రశేఖర్, తిమ్మరాజు వంశీకష్ణ, ఎంసిహెచ్‌ఎ కోటేశ్వరరావు , చెరుకూరి పెద్ద కాశయ్య ,ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ చేస్తున్న మానవతా సంస్థ ప్రతినిధులు

వైసిపితోనే మాదిగలకు న్యాయం

మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు

ప్రజాశక్తి-దర్శి

వైసిపితో మాదిగలకు అన్ని విధాల న్యాయం జరుగుతుందని మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు మాదిగ తెలిపారు. స్థానిక వైసిపి కార్యాల యంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో మాదిగలకు అన్ని విధాలుగా మేలు జరిగినట్లు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి దర్శి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శివప్రసాదరెడ్డిని, వైసిపి ఒంగోలు పార్లమెంట్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో ముండ్లమూరు జడ్‌పిటిసి తాతపూడి రత్నప్రసాద్, దర్శి మాజీ ఎంపిపి ఇత్తడి దేవదానం, వైసిపి ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షుడు దేవప్రసాద్, సన్నీబాబు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కనకరావు మాదిగ

విషమంగా శాంసన్ ఆరోగ్య పరిస్థితి

ప్రజాశక్తి-పొదిలి

మర్రిపూడి దళిత వాడలో పాత కక్ష నేపద్యంలో ఆదివారం ప్రత్యర్థుల దాడిలో గాయపడిన కొండ్రు శాంసన్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు ప్రకటించారు. దీంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. దాడిలో గాయపడిన శాంసన్ ఒంగోలు లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు. తలకు రెండు చోట్ల బలమైన గాయాలు తగలడం వల్ల 48 గంటల తర్వాత ఆరోగ్యం విషయంలో నివేదిక ఇస్తామని వైద్యుడు చెప్పినట్లు శాంసన్ కుమారుడు చంద్ర తెలిపారు. పథకం ప్రకారం తన తండ్రిని హత్య చేసేందుకు మరణ ఆయుధాలతో దాడి చేశారని ఆచప ఆవేదన వెలబుచ్చారు.

ఎన్నికల నియమావళిపై సమీక్ష

ప్రజాశక్తి-పిసిపల్లి

మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై మహిళా పోలీసులు, గ్రామ రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ వెంకట సుబ్బారావు మాట్లాడుతూ అధికారులు ఎన్నికల ప్రవర్తన నియమాలను పటిష్టంగా అమలు చేయాలన్నారు. సబ్‌ఇన్‌స్పెక్టర్ రమేష్‌బాబు మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు రాత్రి 10 గంటల తర్వాత ప్రచారం నిర్వహించ కూడదన్నారు. లౌడ్ స్పీకర్లకు అనుమతి లేదని తెలిపారు. సభలు, సమావేశాలు రాత్రి 10 గంటల లోపే ముగించాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కేసు నమోదు చేస్తామన్నారు. మహిళా పోలీసులు ఎప్పటికప్పుడు సమాచారాన్ని పోలీసులకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ పరిపాలన అధికారి రమణారెడ్డి, విస్తరణ అధికారి మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అధికారులు

మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-కొండపి

మండల పరిధిలోని నేతివారిపాలెం గ్రామంలో మద్యం విక్రయిస్తున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి 28 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ కృష్ణబాజి తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం ... నేతివారిపాలెం గ్రామానికి చెందిన షేక్ రహీం అనే వ్యక్తి అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు దాడులు నిర్వహించిన రహీంను అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి 28 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వరిగడ్డి దగ్ధం

ప్రజాశక్తి-కొండపి

వరిగడ్డి లోడ్‌తో వస్తున్న ట్రాక్టర్‌కు విద్యుత్ తీగలు తగలడంతో మంటలు చెరేగాయి. దీంతో ట్రాక్టర్‌లోని వరిగడ్డి కాలిబూడిదైంది. ఈ ఘటన మర్రిపూడి మండల పరిధిలోని జువ్విగుంట వద్ద మంగళవారం చోటు చేసుకుంది. జువ్విగుంట గ్రామానికి చెందిన మారెడ్డి ఏడుకొండలురెడ్డి వేరే గ్రామంలో వరిగడ్డి కొనుగోలు చేసి ట్రాక్టర్‌పై తీసుకొని వస్తున్నాడు. ఈ క్రమంలో వరిగికి కరెంటు వైర్లు తగడంతో మంటలు చెలరేగాయి. మంటలను గమనించిన స్థానిక కొండపి అగ్నిమాపక కేంద్రం సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక కేంద్రం సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. అప్పటికే వరిగడ్డి మొత్తం కాలి బూడిదైంది.

'నాడు-నేడు' పనులు పరిశీలన

ప్రజాశక్తి- కొత్తపట్నం

మండల పరిధిలోని గమండ్లపాలెం, రాజుపాలెం జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలను ఐడిసిజి ప్రతినిధి సిహెచ్. ప్రవీణ్‌కుమార్ సందర్శి ంచారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో నిర్వహిస్తున్న నాడు-నేడు పనులను పరిశీలించారు. అనంతరం తరగతి గదులు, మరుగుదొడ్లు, గ్రీన్‌బోర్డులు, డిజిటల్ బోర్డులు, మెడికల్ కిట్లు, ఆర్ఒ ప్లాంట్స్, వాల్ పెయింట్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ-2 టి. పద్మావతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. శ్రీనివాసరావు ,రాజేష్ ,పరిశీలకులు డిఎంటి కె. రాము, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

ఎన్నికల ప్రచార ఆటోలను ప్రారంభిస్తున్న మంత్రి సురేష్

ఎన్నికల ప్రచార ఆటోలు ప్రారంభం

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండలోని మంత్రి ఆదిమూలపు సురేష్ క్యాంపు కార్యాలయం వద్ద ఎన్నికల ప్రచార ఆటోలను మంగళవారం ప్రారంభించారు. రాష్ట్ర మున్సిపల్ పట్టణ అభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఈ ఆటోలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు పిచ్చయ్య యాదవ్, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పొగాకు బేళ్ల అమ్మకం

ప్రజాశక్తి-కొండపి

కొండపి వేలం కేంద్రానికి చతుకుపాడు, కె.అగ్రహారం, నెన్నూరుపాడు, మూగచింతల, గుర్రపడియా గ్రామాలకు చెందిన రైతులు 1058 పొగాకు బేళ్లు అమ్మకాని తెచ్చారు. అందులో 850 బేళ్లు అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 228 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ.251, అత్యల్ప ధర రూ.220, సరాసరి ధర రూ.228.47 పైసలు పలికినట్లు వేలం నిర్వహణాధికారి జి.సునీల్‌కుమార్ తెలిపారు.

మాట్లాడుతున్న వైసిపి అభ్యర్థి యడం బాలాజీ

ప్రజా ప్రభుత్వాన్ని ఆదరించండి

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

ప్రజలకు అనేక రకాల పథకాలు అందిస్తూ మేలు చేస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని ఆదరించాలని వైసీపీ అభ్యర్థి యడం బాలాజి కోరారు. స్థానిక శ్రీ లక్ష్మి ప్రియాంక కల్యాణ మండపంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో జగనన్నను మరోసారి సిఎంగా గెలుపించుకోవాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. సమావేశానికి బండారు ప్రభాకరరావు అధ్యక్షత వహించారు. సమావేశంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు తూమాటి చలమయ్య, కో ఆప్షన్ సభ్యులు షేక్ సుబాని, ఏజర్ల సైమన్ బాబు, ఎన్ బలరాం, బండి సాంబయ్య, చిగురుపాటి శ్రీనివాసరావు, షేక్ బాబుల్లా, షేక్ ఉస్మాన్, మస్తాన్‌వలి పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో వైసీపీ అభ్యర్థి రాంబాబు

నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

ప్రజాశక్తి - మార్కాపురం

సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అడుగు జాడల్లో నడుస్తూ ప్రజలందరికీ తోడుగా ఉంటూ మార్కాపురం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని వైసిపి అభ్యర్థి, గిద్దలూరు ఎంఎల్ఎ అన్నా రాంబాబు అన్నారు. పట్టణంలోని 20, 21వ వార్డుల్లోని వీధుల్లో ఆయన ఎన్నికల ప్రచారం మంగళవారం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి జగనన్న పాలనలో అందించిన మంచిని వివరించి కరపత్రాలు అందచేశారు. అనంతరం ప్రజలను అడిగి వారి సమస్యలు తెలుసుకున్నారు.

విలేకర్ల సమావేశంలో గాలి వెంకట్రామిరెడ్డి

స్వతంత్ర అభ్యర్థిగా వెంకట్రామిరెడ్డి

ప్రజాశక్తి - మార్కాపురం

స్వతంత్ర అభ్యర్థిగా మార్కాపురం నుండి పోటీ చేస్తున్నట్లు పశ్చిమ ప్రకాశం రైతు సంఘం అధ్యక్షులు గాలి వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మార్కాపురం ప్రాంత ప్రజలు, రైతుల సమస్యలపై అవగాహన కలిగిన తనను గెలిపించాలని కోరారు.

బిఎస్‌పి అధ్యక్షుడు రాజీనామా

ప్రజాశక్తి - మార్కాపురం

సంద్రపాటి కాలేబు

బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్ష పదవికి సంద్రపాటి కాలేబు మాదిగ రాజీనామా చేస్తున్నట్లు మంగళవారం తెలిపారు. 2010నుండి 2020వరకు ఎంఆర్‌పిఎస్ ఉద్యమంలో చురుగ్గా పనిచేశారు. దళిత సమస్యలపై పనిచేస్తూ గుర్తింపు సంపాదించుకొని 2022లో బీఎస్పీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. ఆర్థిక, వ్యక్తిగత సమస్యలతో పార్టీకి న్యాయం చేయలేక రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

ముస్లింల అభ్యున్నతే టిడిపి లక్ష్యం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

ముస్లింల అభ్యున్నతి కోసం ఆటోనగర్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని టిడిపి అభ్యర్థి, ఎంఎల్ఎ ఏలూరి సాంబశివ రావు అన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో మార్టూరు గొట్టిపాటి నగర్‌కు చెందిన 20 కుటుంబాలు ఆయన సమక్షంలో టిడిపిలో చేరారు. ముస్లింల అభ్యున్నతికి టిడిపి కృషి చేస్తుందని అన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంకొల్లులో ఆటోనగర్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. అధినేత చంద్రబాబు ఇంకొల్లు బహిరంగ సభలో ప్రకటించారని ఏలూరి గుర్తు చేశారు. మార్టూరు, పర్చూరులో సైతం ఆటోనగర్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. నియోజకవర్గంలో 25వేల మందికి రెండు సెంట్లు చొప్పున స్థలాలు ఇచ్చి ఇళ నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకుంటానని అన్నారు. గొట్టిపాటి నగర్, మిగిలిన ప్రధాన రహదారులు, సైడ్ డ్రెయిన్ల నిర్మాణం, చేపడతానన్నారు. గొట్టిపాటి నగర్లో ముస్లిం సోదరుల కోసం షాది ఖానా నిర్మాణం చేస్తానన్నారు.

ఇంకొల్లు రూరల్ : టిడిపి ప్రవేశ పెట్టనున్న సూపర్ సిక్స్ పథకాలను చూసి ఓటేయ్యాలని టిడిపి కూటమి అభ్యర్థి ఏలూరి సాంబశివరావు అన్నారు. మండలంలోని పావులూరు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిడిపి అధికారంలోకి వస్తేనే అబివృద్ధి సాధ్యమని అన్నారు. అందరూ టిడిపికి ఓటేసి అభివృద్ధికి దోహదపడాలని కోరారు. అనంతరం పావులూరు పొలిమేర వీరాంజనేయస్వామి దేవాలయంలో

ప్రజాస్వామ్య రక్షణకే ఇండియా వేదిక

ప్రజాశక్తి - మార్కాపురం

ఇండియా వేదిక పార్టీల నేతల ఐక్యతా అభివాదం

ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి షేక్ సైదాను గెలి పిద్దామని ఇండియా వేదిక సిపిఐ నాయకులు అందే నాసరయ్య, సిపిఎం నాయకులు దగ్గుబాటి సోమయ్య, ఆప్ నాయకులు వేశపోగు సుదర్శన్, ఎన్‌డిపిఐ నాయకులు షేక్ సుభాని, కాం గ్రెస్ నాయకులు షేక్ రెహనాభాను అన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో మంగళ వారం జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. పదేళ్ల బిజెపి మోడీ పాలనలో దేశం అల్లకల్లోలమైందని అన్నా రు. దేశ సంపద మొత్తం నలుగురికి అప్పగించే పనిని మోడీ చేపట్టారని ఆరోపించారు. రాష్ట్రంలో ఉన్న అధికార, ప్రధాన ప్రతిపక్షాలు మోడీకి తొత్తులుగా మారి రాష్ట్రానికి తీరని అన్యాయం చేశారని అన్నారు. బిజెపి, వైసిపి పాలన పోవాలని అన్నారు. మార్కాపూరం కాంగ్రెస్ అభ్యర్థి షేక్ సైదా మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. మార్కాపురం జిల్లా సాధనకు కాంగ్రెస్ ప్రతినిధిగా అన్ని రాజకీయ పక్షాలను, ప్రజాసంఘాలను కూడగట్టి 65రోజులు పోరాటం చేసినట్లు గుర్తు చేశారు. వెలుగొండ ప్రాజెక్టు సాధన కోసం కాంగ్రెస్ ముందుండి పోరాడిందని అన్నారు. మార్కాపురం ప్రాంత అభివృద్ధికి కాంగ్రెస్ కృషి చేస్తుందని చెప్పారు. విభజన హామీలు సాధిస్తామని అన్నారు. సిపిఐ నాయకులు కోడూరి వెంకటరత్నం, షేక్ ఖాసిం, సిపిఎం నాయకులు డికెఎం రఫీ, గుమ్మా బాలనాగయ్య, రూబెన్, రాజు, నన్నేసా, నాగరాజు, రమేష్, కాంగ్రెస్ కొనకనమిట్ల మండల అధ్యక్షులు నిసినం ఇమ్మానియేల్, పొదిలి పట్టణ అధ్యక్షులు ముల్లా జిలాని, తర్లపాడు మండల అధ్యక్షులు జీవయ్య, పొదిలి మండల అధ్యక్షులు నాగరాజు, మార్కాపురం పట్టణ అధ్యక్షులు పఠాన్ నూరుల్లా ఖాన్ పాల్గొన్నారు.

వినూత్నంగా అశోక్ బాబు ప్రచారం

ప్రజాశక్తి - వేమూరు

కొలిమిలో కత్తికి సాన పెడుతున్న అశోక్ బాబు

కొల్లూరు మండలంలో వైసీపీ అభ్యర్థి వరికూటి అశోక్ బాబు వినూత్న ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి వైసిపి పథకాలు వివరించారు. ప్రచారంలో భాగంగా కత్తులు గుడ్డలు తయారు చేసే కొలిమి పనిలో అశోక్ బాబు కూర్చుని కత్తులకు సాన పెట్టి కార్యకర్తలను ఉత్సాహపర్చారు. అన్ని రంగాల్లో, అన్ని వర్గాల్లో తాను ఒకడిగా ఉంటూ ప్రజలతో మమేకమై కలిసి పనిచేస్తానని అన్నారు. తనకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా పని చేస్తున్న సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పెరికల పద్మారావు, మండల ఉపాధ్యక్షులు మురాల రాంబాబు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొల్లూరు : వైసీపీ అభ్యర్థి వరికూటి అశోక బాబు మండలంలో మంగళవారం ఇంటింటికి తిరుగుతూ వైసిపి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. వచ్చే ఎన్నికల్లో తనకు ఓటు వేయాలని కోరారు. సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి వాలంటీర్ల ద్వారా అందించినట్లు చెప్పారు. ఇల్లు లేని పేదలకు ఇల్లు కట్టించినట్లు చెప్పారు. రైతు భరోసా ద్వారా రైతులకు చేదోడుగా నిలిచిన తమ ప్రభుత్వాన్ని ప్రతిపక్ష పార్టీలు విమర్శించడంపై ప్రజలే ఆలోచించాలని కోరారు. టిడిపి ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలను పెట్టి ప్రతి పనికి డబ్బు వసూలు చేసేవారని ఆరోపించారు. టిడిపి అంటేనే పెత్తందారుల పార్టీ అని అన్నారు. అది బానిసల కర్మాగారమని ఆయన ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు సూర్యదేవర రామకృష్ణ, మాజీ ఎంపీపీ పెరికల పద్మారావు, వైస్ ఎంపీపీ మురాల రాంబాబు పాల్గొన్నారు.

టిడిపి నాయకుడు మన్నంకు నివాళి

ప్రజాశక్తి - వేమూరు

మృతదేహానికి నివాళి అర్పిస్తున్న ఆనందబాబు

అమృతలూరు మండలం కూచిపూడి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు మన్నం ప్రసాదరావు (62) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఆయన మృత దేహానికి వేమూరు టిడిపి అభ్యర్థి, మాజీ మంత్రి నక్క ఆనందబాబు పూలమాలవేసి నివాళి అర్పించారు. ప్రసాదరావు కుటుంబానికి సానుభూతి తెలిపారు. కుటుంబానికి టిడిపి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో అమృతలూరు, కూచిపూడి టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హనిమిరెడ్డి సమక్షంలో వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - బల్లికురవ రూరల్

హనిమిరెడ్డి సమక్షంలో వైసిపిలో చేరిన నేతలు

మండలంలోని కొప్పెరపాడు మాజీ సర్పంచ్ హరిశ్చంద్ర మరో 20 కుటుంబాలు వైసిపి అభ్యర్థి పానెం హనిమిరెడ్డి సమక్షంలో మంగళవారం వైసిపిలో చేరారు. వారికి వైసిపి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హనిమిరెడ్డి మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి ప్రజలు మరల వైసిపికి పట్టం కట్టాబోతున్నారని అన్నారు.

సంక్షేమ పాలనను ఆదరించండి

ప్రజాశక్తి - కర్లపాలెం

ఎన్నికల ప్రచారంలో కోన నిఖిల్

పేదల సంక్షేమానికి కృషి చేస్తున్న సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఎంఎల్ఎ కోన రఘుపతిని మరో సారి ఆదరించాలని కోన రఘుపతి తనయుడు నిఖిల్ కోరారు. మండలంలోని గణపవరం పంచాయతీలో ఎన్నికల ప్రచారం మంగళవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం మళ్లీ వస్తేనే పేదవారికి పథకాలు నేరుగా ఇంటికి వస్తాయని అన్నారు. వైసిపి ప్రభుత్వం అందరికీ అండగా ఉండే పార్టీ అని అన్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాలు లబ్ధి మీ ఇంటికే చేరిందో, లేదో ఆలోచించుకొని ఓటు వేయాలని కోరారు. ఈనెల 19న తన తండ్రి నామినేషన్ వేసే సందర్భంగా ప్రతి ఒక్కరూ హాజరై ఆయన గెలుపుకు తోడ్పడాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ ఏడుకొండలు, సర్పంచ్ అంకమ్మ, ఉప సర్పంచ్ రవికుమార్, వార్డు సభ్యులు నాగరాజురెడ్డి, ఎంపీటీసీ ఆసిఫ్ ఆలీ, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షంషేర్, ఇసాక్, స్వామిరెడ్డి, రమేష్, మనోహర్ పాల్గొన్నారు.

అంబడిపూడిలో ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి - బల్లికురవ రూరల్

ఎన్నికల ప్రచారంలో గొట్టిపాటి హర్షవర్ధన్

టిడిపి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్‌కు మద్దతుగా గొట్టిపాటి కమల కిషోర్ మండలంలోని అంబడిపూడిలో ఇంటింటి ప్రచారం చేశారు. టిడిపి అధికారంలోకి వచ్చాక అవ్వ తాతలకు నెల నుండే రూ.4వేలు పెన్షన్ ఇస్తామని చెప్పారు. 18ఏళ్ల నిండిన ఆడబిడ్డలకు నెలకు రూ.1500, తల్లికి వందనం కింద చదువుకునే బిడ్డలకు రూ.15వేలు, ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలెండర్లు, నిరుద్యోగ భృతి రూ.3 వేలు ఇస్తామని అన్నారు. పారిశ్రామిక అభివృద్ధితో యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. ఎంఎల్ఎగా గొట్టిపాటి రవికుమార్, ఎంపిగా టి కృష్ణప్రసాద్‌ను గెలిపించాలని కోరారు.

సంతమాగులూరు : రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేస్తే వృద్ధులందరికీ రూ.4వేల పెన్షన్ ఇస్తారని ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ తనయుడు గొట్టిపాటి హర్షవర్ధన్ తెలిపారు. మండలంలోని కొమ్మాలపాడులో తన తండ్రి గొట్టిపాటి రవికుమార్‌కు మద్దతుగా ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం మంగళవారం నిర్వహించారు. టిడిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సూపర్ సిక్స్ పథకాల అమలు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు. ముస్లిం, బీసీ కులాల వారీగా ఆర్థిక భరోసా లభించేందుకు వివిధ రకాల పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తామని అన్నారు. ఎంఎల్ఎగా తన తండ్రి గొట్టిపాటి రవికుమార్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో తేలప్రోలు రమేష్, ధూపాటి ఏసోబు, చేవూరి వాసురెడ్డి, ఆట్లా పెద్ద వెంకటరెడ్డి, మోతాదు భాష, కొనికి గోవిందమ్మ, గుమ్మా జ్యోతి, నాగబోతు సుజాత, గౌసియా పాల్గొన్నారు.

రాష్ట్రానికి ద్రోహం చేసిన..

బిజెపిని, దాని తొత్తు పార్టీలను ఓడించాలి : సిపిఎం

ప్రజాశక్తి నాగులుప్పలపాడు

రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపిని, దాని పొత్తు తొత్తు పార్టీలైన టిడిపి, జనసేన కూటమిని, నిరంకుశ వైసిపిని సార్వత్రిక ఎన్నికల్లో ఓడించాలని సిపిఎం జిల్లా నాయకులు ఎస్కె.మాబు కోరారు. నాగులుప్పలపాడులోని ప్రజాసంఘాల కార్యాలయంలో సిపిఎం మండల స్థాయి సమావేశం మంగళవారం నిర్వహించారు ఈసందర్భంగా మాబు మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వడంలోనూ, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో బిజెపి ద్రోహం చేసిందన్నారు మతవిద్వేషాలను రెచ్చగొట్టి ప్రజలమధ్య చిచ్చు పెట్టి విబేదాలు సష్టిస్తూ తిరిగి దేశంలో అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తుందన్నారు రాష్ట్రంలో ఒక్కశాతం కూడ ఓటింగ్ లేని బిజెపి రాష్ట్రంతో పాటు రెండు పార్టీలను శాసిస్తుందని విమర్శించారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్న బిజెపిని దానికి మద్దతు తెలిపే పార్టీలు, కార్పోరేట్ శక్తులకు వ్యతిరేకంగా పోరాడేందుకు ఇండియా వేదికగా ఏర్పడిందన్నారు. ఇండియా వేదిక ఒప్పందంలో భాగంగా వామపక్షాలు బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలన్నారు. అందులో భాగంగా కాంగ్రెస్‌పార్టీ సంతనూతలపాడు నియోజకవర్గ అభ్యర్థి పాలపర్తి విజేష్‌రాజ్, కాంగ్రెస్ పార్టీ బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి జేడీ శీలాన్ని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థుల నామినేషన్‌లో సిపిఎం కార్యకర్తలందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు జె.జయంతిబాబు, సిపిఎం మండల కార్యదర్శి టి.శ్రీకాంత్ ,జి. బసవపున్నయ్య, వివిధ గ్రామాల సిపిఎం నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడులో మాట్లాడుతున్న ఎస్‌కె.మాబు

చీమకుర్తి : బిజెపిని, దాని తొత్తు పార్టీలను సార్వత్రిక ఎన్నికల్లో ఓడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్కె.మాబు కోరారు. స్థానిక పంగులూరికృష్ణయ్య భవనంలో సిపిఎం సభ్యుల జనరల్ బాడీ సమావేశం బెజవాడశ్రీనివాసరావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాబు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలన్నారు. రాజధాని నిర్మాణం,విభజన హామీలు అమలుచేయకుండా రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపిని, దానికి మద్దతు ఇస్తున్న పొత్తు,తొత్తు పార్టీలను ఓడించి ఇండియా వేదిక బలపరుస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి పాలపర్తి విజేష్‌రాజును గెలిపించాలని కోరారు.అనంతరం ఇండియా వేదిక సంతనూతలపాడు నియోజక అభ్యర్థి పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్‌రాజు, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి తుమ్మల సుబ్బారావు, మండల అధ్యక్షులు వేల్పుల వెంకటేశ్వర్లు, కిసాన్ కాంగ్రెస్ నాయకులు రాజగోపాలరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి రవి, సిపిఎం మండల కార్యదర్శి పూసపాటి వెంకటరావు, సిపిఎం మండల నాయకులు రామారావు, క్రిష్టిపాటి చిన్నపురెడ్డి, కొల్లూరి వెంకటేశ్వర్లు, పొత్తూరి సురేష్, పులి ఓబులరెడ్డి, కుమ్మిత శ్రీనివాసులరెడ్డి, ఎస్ ఆదినారాయణ,బి.వీరాంజనేయులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

టంగుటూరులో మాట్లాడుతున్న కంకణాల ఆంజనేయులు

శింగరాయకొండ : సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు తెలిపారు. టంగుటూరులో సిపిఎం జనరల్ బాడీ సమావేశం వేసుపోగు మోజెస్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని, లౌకిక రాజ్యం, రాజ్యాంగాన్ని కాపాడుకోవాలన్న, మతోన్మాదం నుంచి దేశాన్ని కాపాడు కోవాలన్న, ముస్లిం, క్రిస్టియన్ మతాల మీద దాడులు ఆగాలంటే బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మోడీ మొక్కుతున్న టిడిపిని, జనసేనని, వైసిపిని ఓడించాలని సిపిఎం ప్రజలను కోరుతుందన్నారు. బిజెపికి తొత్తులుగా వ్యవహరిస్తున్న పార్టీలను ఓడించి లౌకిక భారతాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గంటెనపల్లి శ్రీనివాసరావు, టంగుటూరి రాము, సిపిఎం టంగుటూరు మండల కన్వీనర్ వి.మోజెస్, బెజవాడ శివయ్య, వి. సింగయ్య, పడిదపు రవికుమార్, ప్రేముల బాబూరావు కె. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

18న శ్రీపతి సతీష్ నామినేషన్

ప్రజాశక్తి-కొండపి

కాంగ్రెస్ పార్టీ కొండపి నియోజకవర్గ అభ్యర్థి శ్రీపతి సతీష్ ఈనెల 18న మండల కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేయనున్నట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. ఉదయం 10.45 గంటలకు తాను నామినేషన్ దాఖలు చేయనున్నట్లు అభ్యర్థి శ్రీపతి సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సిపిఎం, సిపిఐ జిల్లా నాయకులు,విద్యార్థి విభాగం నాయకులు, ఐఎన్‌టియుసి , రైతు సంఘం, ఎస్‌సి,ఎస్‌టి మైనారిటీ విభాగం నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని శ్రీపతి సతీష్ కోరారు.

ఉప్పుగుండూరులో 'భవిష్యత్‌కు గ్యారెంటీ'

ప్రజాశక్తి- నాగులుప్పలపాడు

మండల పరిధిలోని ఉప్పుగుండూరు గ్రామంలో బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి సంతనూతలపాడు నియోజక వర్గ అభ్యర్థి బిఎన్. విజయకుమార్ ఇంటింటికీ తిరిగి టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాల గురించి ప్రజలకు వివరించారు. వైసిపి పాలనలో గుండ్లకమ్మ గేట్లు మరమ్మతులు చేయకుండా రైతులకు అన్యాయం చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కస్టర్ ఇన్‌ఛార్జి గుమ్మడి సాయిబాబా, కూటమి నాయకులు తేళ్ళ మనోజ్ , కాట్రగడ్డ చంద్రబాబు, షేక్ ఖాజావలి, కనగాల శ్రీను, సెల్వం, జంజనం వెంకటసుబ్బయ్య, జాన్సన్, పెంట్యాల వెంకటేశ్వర్లు, పెంట్యాల కోటి, కాకర్ల లక్ష్మి వరప్రసాదు, ఆత్మకూరి వాసు పాల్గొన్నారు.

వైసిపితోనే పేదల సంక్షేమం

వైసిపి దర్శి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి

ప్రజాశక్తి-దర్శి

వైసిపితోనే పేదల సంక్షేమం సాధ్యమని వైసిపి దర్శి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందాలంటే జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. మండల పరిధిలోని తూర్పు వీరాయిపాలెంలో ఎన్నికల ప్రచారం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీన అవ్వా, తాతలకు పింఛన్లు అందజేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డేనని కొనియాడారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో మహిళలు, అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందన్నారు.తొలుత వివిధ గ్రామాలకు చెందిన నాయకులు వైసిపిలో చేరారు. బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు వెన్నపూస వెంకటరెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు కుమ్మిత అంజిరెడ్డి, డాక్టర్ ఎస్ఎం.బాష, స్థానిక తిరుపతిరెడ్డి, వీరాయపాలెం గ్రామ నాయకులు ముప్పరాజు శ్రీనివాసరావు, హరిబాబు, లక్ష్మణ్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపిలో చేరిన వారితో బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

టిడిపితోనే బీసీల అభివృద్ధి : గొట్టిపాటి

ప్రజాశక్తి -దర్శి

టిడిపితోనే బీసీల అభివద్ధి సాధ్యమని టిడిపి కూటమి దర్శి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. స్థానిక కురిచేడు రోడ్డులోని ఐఒసి పెట్రోల్ బంకు వద్ద జయహో బీసీ సభ టిడిపి జిల్లా అధ్యక్షుడు నూకసాని బాలాజీ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బీసీ రాష్ట్ర, జిల్లా నాయకులు, డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, మాగుంట రాఘవరెడ్డి మాట్లాడారు. అనంతరం బీసీ డిక్లరేషన్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, జనసేన పార్టీ అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, నాయకులు చిట్టే వెంకటేశ్వర్లు బొమ్మ రెడ్డి ఓబుల్ రెడ్డి, కూరపాటి శ్రీను, నెమలయ్య, నాగులపాటి శివ కోటేశ్వరరావు,బీసీ నాయకులు నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గొట్టిపాటి లక్ష్మి

టిడిపితోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం

టిడిపితోనే ఎస్సీ, బీసీలకు సమన్యాయం జరుగుతుందని టిడిపి దర్శి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. దర్శి పట్టణ పట్టణ పరిధిలోని ఎస్‌సి కాలనీ 3,4వ వార్డుల్లో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, వైస్ చైర్మన్ గర్నెపూడి స్టీవెన్, వార్డు మెంబర్ దినకర్, టిడిపి పట్టణ అధ్యక్షుడు యాదగిరి వాసు, శోభారాణి, మహిళలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరుతున్న దేవరపాలెం నాయకులు

కాంగ్రెస్‌లో చేరిక

ప్రజాశక్తి-చీమకుర్తి

మండల పరిధిలోని దేవరపాలెం క్రిష్టిపాలెంకు చెందిన పలువురు కాంగ్రెస్‌లో చేరారు. యూత్ కాంగ్రెస్ నేషనల్ కోఆర్డినేటర్ దాసరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాలపర్తి విజేష్‌రాజు సమక్షంలో పార్టీలో చేశారు. విజేష్ రాజు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మందా రమేష్, పాలపర్తి చిన్నకోటేష్,మల్లవరం స్టీఫెన్, మందాజాను, చిన్న, ఏసోబు, గుత్తిరాజు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వారితో జయ సింహా రెడ్డి

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి- హనుమంతునిపాడు

మండల పరిధిలోని హాజీపురంలో సూపర్ సిక్స్ పథకాలపై టిడిపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి తనయుడు జయ సింహారెడ్డి సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడబు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో 30 కుటుంబాల వారు టిడిపిలో చేశారు. జయ సింహారెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జి గాయం తిరుపతిరెడ్డి, ఎంపిటిసి ఉడుముల సుబ్బారెడ్డి, సర్పంచి సానికొమ్ము బ్రహ్మ రెడ్డి,ఎస్‌సి సెల్ అధ్యక్షుడు తాతపూడి బుజ్జి, ఉప సర్పంచి కత్తి కిషోర్, చీకటి వెంకట సుబ్బయ్య,గాయం రామిరెడ్డి, మురహరి నరసయ్య, గంగిరెడ్డి రమేష్ రెడ్డి,కొడాలి దశరథ తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని సన్మానిస్తున్న వైసిపి నాయకులు

మంత్రి సురేష్‌కు సన్మానం

ప్రజాశక్తి-కొండపి

మండల పరిధిలోని గోగినేనివారిపాలెం, కట్టుబడిపాలెం గ్రామాలలో మంత్రి సురేష్ ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి కొండపి నియోజక వర్గ అభ్యర్థి, మంత్రి ఆదిమూలపు సురేష్ ఆయా గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ప్రజలతో మాట్లాడారు. గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు కలిసి ప్రతి ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం మంత్రి సురేష్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ గోగినేని శారద వెంకటేశ్వర్లు, వైసిపి మండల కన్వీనర్ ఆరికట్ల కోటిలింగయ్య, చింతల గ్రానైట్ అధినేత చింతల వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు చింతల సుబ్బారావు, చింతల వెంకటేశ్వర్లు, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

రాజీనామా పత్రాలు చూపుతున్న వాలంటీర్లు

వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి-శింగరాయకొండ

టంగుటూరు మండలానికి చెందిన పలువురు వాలంటీర్లు మంగళవారం మూకుమ్మడి రాజీనామా చేశారు. వాలంటీర్ల అసోసియేషన్ అధ్యక్షుడు పిల్లి పోగు జీవన్ కుమార్ ఆధ్వర్యంలో వాలంటీర్లు తమ రాజీనామా పత్రాలను ఎంపిడిఒ, గ్రామ కార్యదర్శులకు అందజేశారు.

వైసిపి ప్రభుత్వంలో ఎస్‌సిలకు అన్యాయం

ప్రజాశక్తి-దర్శి

వైసిపి ప్రభుత్వంలో ఎస్‌సిలకు తీవ్ర అన్యాయం జరిగినట్లు టిడిపి ఎస్‌సి సెల్ దర్శి నియోజకవర్గ నాయకడు తాతపూడి యల్లయ్య తెలిపాడు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాయన మాట్లాడారు. టిడిపి ప్రభుత్వ హయాంలోనే ఎస్‌సిలకు న్యాయం జరిగిందన్నారు.వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్‌సిలకు దాడులు జరుగుతున్నాయని విమర్శించారు. స్వారత్రిక ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి సెల్ నాయకులు కౌలు, దినకర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కాపు జేపసీ కన్వీనర్ వాసిరెడ్డి ఏసుదాసు

టిడిపితోనే కాపుల అభివృద్ధి

ప్రజాశక్తి-దర్శి

టిడిపి అధికారంలోకి వస్తేనే కాపులకు అన్ని విధాల మేలు జరుగుతుందని కాపు జేఏసీ కన్వీనర్ వాసిరెడ్డి దేవదాస్ తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాపు సంక్షేమం టిడిపితోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు. దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కాపులను గుర్తించినట్లు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో కాపులందరూ టిడిపికి ఓట్లు వేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సంజీవరావు, నాయకులు తోట రాముడు, అనీల్, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

గుంతలతో ప్రజల అవస్థలు

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

నీటి పథకం కోసం పైపుల ఏర్పాటు కోసం తీసిన గుంతలు పూడ్చక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా పైప్ లైన్ వేసేందుకు రహమత్ నగర్,ఎస్‌సి కాలనీలో గుంతలు తీశారు. పైప్ లైన్ లు వేశారు నీటి సరఫరా చేయలేదు. కొన్ని చోట్ల గుంతలు పూడ్చలేదు. రాకపోకలు సాగించేందుకు ప్రజలు అవస్థలు పడుతున్నారు. దాదాపు రెండు నెలలుగా ఈ గుంతల గురించి గురించి పట్టించు కొక పోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయంలో ఆ ప్రాంతంలో నడవాలంటే ఇబ్బందిగా ఉందని పలువురు మహిళలు వాపోయారు. అధికారులు ఎన్ని సార్లు సమస్య గురించి వివరించినా పట్టించుకోవడం లేదని లాకా వెంగలరావు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పైపులైన్ కోసం తీసిన గుంతలను పూడ్చాలని ప్రజలు కోరుతున్నారు.

క్రీడాకారులకు అడ్డా.. పాకల గడ్డ..

- జాతీయస్థాయిలో సత్తా చాటుతున్న విద్యార్థులు

ప్రజాశక్తి-శింగరాయకొండ

పరిమళం మోసుకు రమ్మని గాలికి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. పతకాలు తీసుకురమ్మని వీరికి చెప్పాల్సిన పనిలేదు. జాతీయ, రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో సత్తా చూపి పతకాలు సాధిస్తున్నారు. వారంతా పేదింటి కుసుమాలు. వారివి సముద్ర మీద ఆధారపడి బతికే కుటుంబాలు. ఆటల తోటలలో వికసిస్తూ సత్తా చాటుతారు. ఆటల్లోనే కాకుండా చదువులోనూ ప్రతిభ చూపుతున్నారు. మెరికలు లాంటి క్రీడాకారులకు శిక్షణ నిచ్చే వ్యాయామ ఉపాధ్యాయుడు పిల్లి హాజరత్తయ్య తోడైతే అద్భుతాలు జరగాల్సిందే.

శింగరాయకొండ మండలం పాకల జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థుల పతకాలను బ్రాండ్ అబాసిండర్లు నిలుస్తున్నారు. జాతీయ, రాష్ట్రస్థాయి ఆటల పోటీలలో సత్తా చాటుతున్నారు. అలాంటి క్రీడాకారులనైపుణ్యాన్ని గురించి తెలుసుకోవాల్సిందే...

కబడ్డీ ఆడుతున్న విద్యార్థినులు

వ్యాయాయ ఉపాధ్యాయురాలిని అవుతా

వాయల యమున . అథ్లెటిక్స్ క్రీడా కారిణి

పాకల క్రాంతి నగర్‌కు చెందిన వాయల ప్రసాద్, ఏసమ్మ కుమార్తె యుమున 9వ తరగతి చదువుతోంది. అథ్లెటిక్స్ మరియు జూడో ఆటలలో తర్ఫీదు పొందుతోంది. ఎస్‌జిఎఫ్ఐ రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో 36 కేజీల విభాగంలో తతీయ స్థానం సాధించి సంచలనం సష్టించింది. వ్యాయామ ఉపాధ్యాయురాలు కావాలనే ఆశయంతో ముందుకు సాగుతున్నట్లు యమున చెబుతోంది.

పోలీసు అవుతా : వాయల ప్రశాంత్

వాలీబాల్, కబడ్డీ క్రీడాకారుడు

పాకల పోతయ్యగారి పాలెంకు చెందిన వాయల శ్రీను, ప్రమీల దపంతుల కుమారుడు ప్రశాంత్. 9వ తరగతి చదువుతున్నాడు. వాలీబాల్, కబడ్డీ ఆటల్లో ప్రతిభ చాటుతున్నాడు. ఎస్‌జిఎఫ్ఐ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొని సత్తా చాటాడు. అంతర్జాతీయ స్థాయి వాలీబాల్ పోటీల్లో ఆడాలన్నదే ప్రశాంత్ లక్ష్యం. పోలీస్ ఆఫీసర్‌గా ప్రజలకు సేవలు అందిచాలన్నా లక్ష్యంతో ముందుకు సాగుతున్నాడు.

ఉద్యోగ సాధనే ధ్యేయం : మామిళ్ళ రాకేష్

జూడో, వాలీబాల్ క్రీడాకారుడు

పాకల క్రాంతి నగర్‌కు చెందిన మామిళ్ళ నాగూర్, పద్మ దంపతుల కుమారుడైన మామిళ్ల రాకేష్ పదవ తరగతి చదువుతున్నాడు. జూడో,వాలీబాల్ పోటీల్లో రాణిస్తున్నాడు. ˘వర్నమెంట్ ఉద్యోగ సాధనే ధ్యేయమని చెబుతున్నాడు.

ప్రజా సేవే లక్ష్యం : కోడూరి సిపోరా

జాతీయ స్థాయి కబడ్డీ క్రీడాకారిణి

పాకల శాంతినగర్ చెందిన లాజరు.సువార్తమ్మ దంపతుల ముద్దుబిడ్డ సిపోరా. ఈమెకు క్రీడలంటే ఎంతో ఆసక్తి. 9వ తరగతిలోనే జాతీయస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీల్లో పాల్గొని సత్తా చాటింది. సీనియర్ నేషనల్స్‌లో చోటే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. సబ్ ఇన్‌స్పెక్టర్‌గా ఉద్యోగం సాధించి ప్రజలకు సేవలు అందిస్తానని సిపోరా చెబుతుంది.

వ్యాయామ ఉపాధ్యాయుడిని అవుతా

దగ్గుమాటి రవి వర్మ, వాలీబాల క్రీడాకారుడు

పాకల అంబేడ్కర్ నగర్‌కు చెందిన దగ్గుమాటి వెంకటేశ్వర్లు బుజ్జమ్మ కుమారుడు రవివర్మ వాలీబాల్, షటిల్ క్రీడల్లో సాధన చేస్తున్నాడు. రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ఐ వాలీబాల్ పోటీల్లో పాల్గొని సత్తా చాటాడు. వ్యాయామ ఉపాధ్యాయుడిగా జీవితంలో స్థిరపడాలన్నదే ధ్యేయమని రవివర్మ చెబుతున్నాడు.

జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేస్తా

పిల్లి హజరత్తయ్యవ్యాయామ ఉపాధ్యాయుడు, పాకల

వాలీబాల్, కబడ్డీ, జూడో, అథ్లెటిక్స్ క్రీడలలో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నా నావద్ద శిక్షణ పొందిన విద్యార్థులు 2023- 24లో 42 మంది రాష్ట్రస్థాయి పోటీల్లో, ఇద్దరు జాతీయ స్థాయి పోటీలో పాల్గొని సత్తా చాటారు. గ్రామస్తుల సహకారంతో అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నా.

గ్రామానికి మంచి పేరు తెచ్చేందుకు కృషి

డివిఎస్. ప్రసాద్, ప్రధానోపాధ్యాయుడు, పాకల

పాఠశాలలో మంచి ఆట స్థలం అందుబాటులో ఉంది. పాకల క్రీడా కారులకు పుట్టినిల్లు. క్రీడల్లో ప్రకాశం జిల్లాలో పాకల స్థానం ప్రత్యేకం ఉంది. జాతీయ స్థాయిలో పాకల స్థానాన్ని సుస్థిరం చేసే దిశగా మా ప్రయత్నం నిరంతరం కొనసాగిస్తాం.

పోలీసు ఆఫీసర్ అవుతా : కుర్రు త్రిగుణ

జాతీయ స్థాయి కబడ్డీ క్రీడాకారిణి

పాకల చెల్లమ్మ గారి పాలెంకు చెందిన కుర్రు అల్లమౌలు, రమా దేవిల ముద్దుల తనయ త్రిగుణ. పదో తరగతి చదువుతున్నది. అండర్-17 రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొని ప్రకాశం జట్టును తతీయ స్థానంలో నిలపడంలో తన వంతు పాత్రను పోషించింది. పోలీస్ ఆఫీసర్‌ను అవుతానని చెబుతోంది.

ఓటర్లకు అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి-పొదిలి

మే 13న నిర్వహిస్తున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా తెలిపారు. మండల పరిధిలోని మండలంలోని పోలింగ్ కేంద్రాలను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలోని వసతులను పరిశీలించారు. మండుటెండలను సైతం లెక్కచేయకుండా మండలంలోని 44 గ్రామాలలో ఉన్న 66 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలన్నారు. పొదిలి పట్టణ నగర పంచాయతీ పరిధిలోని 33 కేంద్రాలతో పాటు ఏలూరు, సాల్లూరు, ఉప్పలపాడు, తలమళ్ళ, అన్నవరం, ఆముదలపల్లి, ఈగలపాడు, పాములపాడు, కుంచెపల్లి, దాసళ్లపల్లి, మల్లవరం, సూడానగుంట, తుమ్మగుంట, అక్కచెర్వువులతో పాటు గ్రామీణ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. సబ్ కలెక్టర్ వెంట తహశీల్దారు మహమ్మద్ జియా, సిఐ మల్లిఖార్జునరావు, ఎంఇఒ శ్రీనివాసులు, ఎస్ఐ కోటయ్య, మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్ఐలు రమేష్ బాబు, కిలారి సుబ్బారావు, ఎంజ ఇఒ శ్రీనివాసులు,సెక్టార్ ఆఫీసర్లు, సూపర్‌వైజరవ్లు, బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ రాహుల్ మీనా

గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు

8 కిలోల గంజాయి స్వాధీనం

పట్టుకున్న రైల్వే సర్కిల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఒంగోలు రైల్వే సర్కిల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం ఒంగోలు రైల్వే స్టేషన్‌లో 8 కిలోల గంజాయిని స్వాధీం చేసుకుంది.

గుంతకల్ రైల్వే ఎస్‌పి చౌడేశ్వరి ఉత్తర్వులు మేరకు, నెల్లూరు రైల్వే డిఎస్‌పి సి.విజయ్ భాస్కర్ రావు పర్యవేక్షణలో మంగళవారం మధ్యాహ్నం 12.30గంటలకు ఒంగోలు రైల్వే సర్కిల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ సిఐ ఎన్. శ్రీకాంత్ బాబు, సిబ్బంది కెవి రమణ , వి శ్రీనివాసరావు ఆర్‌పిఎఫ్ సిఐ హీరా సింగ్, ఏఎస్ఎస్ శ్రీనివాసరావు, తహశీల్దార్ ఎం సుజన కుమార్ ఆధ్వర్యంలో ఒంగోలు రైల్వే స్టేషన్ వద్ద తనిఖీలు చేపట్టారు. రైల్ నెంబర్ 12841 కోరమండల్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి రవాణా అవుతుందన్న సమాచారం తెలిసింది. దీంతో ఆ రైలుకి ఒంగోలులో హాల్ట్ లేకపోయినా ఆపి తనిఖీ చేయగా బి-వన్ బోగిలో గుర్తు తెలియని వ్యక్తులు నాలుగు బండిల్స్‌లో గంజాయిని రవాణా చేస్తున్నారు. ఈ విషయమై టిసి ఉమేష్ కుమార్ ఇచ్చిన సమాచారం మేరకు తనిఖీ చేసి, గంజాయిగా నిర్ధారించుకొని స్వాధీనం చేసుకున్నారు. ఆర్‌పిఎఫ్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

ఎన్నికల సమాచారం తెలియజేసేందుకే..

మీడియా సెల్‌ను ప్రారంభించిన కలెక్టర్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో ఎన్నికల ప్రక్రియలో భాగంగా చేపడుతున్న కార్యక్రమాలను, సమాచారాన్ని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి గురించి ఎప్పటికప్పుడు మీడియా ద్వారా ప్రజలకు తెలియచేసేలా మీడియా సెల్ ను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏఎస్ దినేష్ కుమార్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని రికార్డ్ భవనంలో ఏర్పాటు చేసిన ఎన్నికల మీడియా సెల్ ను కలెక్టర్ దినేష్ కుమార్ ప్రారంచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ గత నెల మార్చి 16 వ తేదీన కేంద్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన సమయం నుంచి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందన్నారు. భారత ఎన్నికల సంఘం నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ, జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పక్కాగా అమలు చేస్తున్నామన్నారు. జిల్లాలో సార్వత్రిక ఎన్నికలను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియలో భాగంగా చేపడుతున్న కార్యక్రమాలను, సమాచారాన్ని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై ప్రజలు, రాజకీయ పక్షాలకు తెలియచేసేలా, మీడియా సెల్ ను ఏర్పాటు చేశామన్నారు.

మీడియా సెల్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

మీడియా సెల్ ద్వారా ఎన్నికల ప్రక్రియకు సంబంధించి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో జరుగుతున్న పూర్తి సమాచారాన్ని మీడియాకు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఓటర్లలో చైతన్యం తీసుకుని రావడం, పోలింగ్ శాతాన్ని పెంచడం కోసం అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములను చేసి.. జిల్లాలో స్వీప్ కార్యక్రమం ద్వారా పెద్ద ఎత్తున ఓటర్ల అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. మీడియా సెల్‌లో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ కూడా పనిచేస్తుందని, ఈ కమిటీ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో రాజకీయ ప్రకటనలకు సంబంధించి ముందస్తు అనుమతులు ఇస్తుందన్నారు. దీంతో పాటు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చే పెయిడ్ న్యూస్‌ను పర్యవేక్షిస్తుందని కలెక్టర్ వివరించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో రాజకీయ ప్రకటనలకు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరని కలెక్టర్ పేర్కొన్నారు. ఇప్పటివరకు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీకి 17 దరఖాస్తులు రాగా నిబంధనల మేరకు 10 దరఖాస్తులను అనుమతించామని, 7 దరఖాస్తులను తిరస్కరించినట్లు కలెక్టర్ వివరించారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటి కలెక్టర్ ఝాన్సీ లక్ష్మి, డిఐపిఆర్‌ఓ గ్రేస్ లినోర, డిపిఆర్‌ఓ రమేష్, డివిజనల్ పిఆర్‌ఓ డి. దుర్గాప్రసాద్ రావు, ఎంసిఎంసి సభ్యులు కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి చేశాం..

సిఇఒకు వివరించిన కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

నామినేషన్ల స్వీకరణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏఎస్ దినేష్ కుమార్ తెలిపారు. నామినేషన్ల స్వీకరణతో పాటు ఎన్నికలకు సంబంధించిన వివిధ ఏర్పాట్లపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సిఇఒ) ముఖేష్ కుమార్ మీనా మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి కలెక్టర్ తో పాటు సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకష్ణ, డిఆర్‌ఒ ఆర్.శ్రీలత, ఒంగోలు పార్లమెంటరీ నియోజకవర్గ ఏఆర్‌ఒ జ్యోతి, ఇతర అధికారులు పాల్గొన్నారు. సి- విజిల్ యాప్ ద్వారా వస్తున్న ఫిర్యాదుల పరిష్కారం, ఓటర్లను ప్రలోభ పెట్టేలా తరలిస్తున్నట్లుగా అనుమానిత డబ్బు, ఇతర వస్తువుల కట్టడి వంటి అంశాలపై జిల్లాల వారీగా సిఇఒ ఈ సందర్భంగా సమీక్ష నిర్వహించారు. సి - విజిల్ ద్వారా వస్తున్న ఫిర్యాదుల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని సిఇఒ తెలిపారు. జిల్లాల్లో ఈ విధంగా ప్రతి ఫిర్యాదును వెంటనే పరిష్కరిస్తున్నామని కలెక్టర్ వివరించగా సిఇఒ అభినందించారు. జిల్లాలో ఇప్పటివరకు రూ.1.30 కోట్లకు పైగా అనుమానిత డబ్బు, ఇతర వస్తువులను సీజ్ చేశామని కలెక్టర్ తెలిపారు. ఓట్ల కౌంటింగ్ కు సంబంధించి ఏఆర్‌ఒల ప్రతిపాదనలను కూడా త్వరలోనే పంపుతామని సిఇఒకు ఆయన వివరించారు. పోలింగ్ నిర్వహణకు సంబంధించిన మెటీరియల్ అన్ని పోలింగ్ స్టేషన్లకు చేరేలా సమగ్రంగా పర్యవేక్షిస్తున్నామని కలెక్టర్ వివరించారు.

స్ట్రాంగ్ రూమ్స్ వద్ద మూడంచెల భద్రత

- కేంద్ర సాయుధ బలగాలతో పటిష్ట పహారా
- భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన ఎస్‌పి గరుడ్ సుమిత్ సునీల్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో స్ట్రాంగ్ రూమ్స్ వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్‌పి గరుడ్ సుమిత్ సునీల్ తెలిపారు. కేంద్ర సాయుధ బలగాలతో పటిష్ట పహారా ఉంటుందన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఒంగోలు పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఒంగోలు ట్రిపుల్ ఐటిలో ఈవిఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్, కొండపి అసెంబ్లీ, ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గానికి సంబధించి రైజ్ ఇంజనీరింగ్ కాలేజీలో ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ కేంద్రాలను మంగళవారం జిల్లా ఎస్‌పి పరిశీలించారు. అక్కడ భద్రత బందోబస్త్ ఏర్పాట్లపై పోలీసు అధికారులకు పలు సూచనలు తెలియజేశారు. స్ట్రాంగ్ రూమ్ లు, చుట్టుపక్కల ప్రాంతాలను, ప్రధాన మార్గాలను పరిశీలించి, రక్షణ పరంగా ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, పటిష్ట భద్రత చర్యలు చేపట్టాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల బారికేడ్లు ఏర్పాటు చేయాలని, కేంద్ర సాయుద దళాలు, స్థానిక పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలిలన్నారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద గార్డ్స్ ని తనిఖీ చేసి 24 గంటలూ అప్రమత్తంగా ఉండాలని, స్థానిక అధికారులు స్ట్రాంగ్ రూంలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా స్ట్రాంగ్ రూంలు, కౌంటింగ్ కేంద్రాల వద్ద సి కెమెరాలతో పాటూ మూడంచెల భద్ర తా వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. స్ట్రాంగ్ రూంల వద్ద పోలీసు మరియు కేంద్ర సాయుధ బలగాలతో పటిష్ట పహారా ఉంటుందని, నియోజకవర్గాల వారీగా ఈవిఎంలను సురక్షితంగా పంపిణీ, డిపాజిట్ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్‌పి గరుడ్ సుమిత్ సునీల్

ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా అన్ని శాఖల సమన్వయంతో పకడ్బందీగా ప్రణాళికలు చేపట్టినట్లు ఆయన వివరించారు. ఎస్‌పి వెంట ఒంగోలు ఆర్డీఓ సుబ్బారెడ్డి, ఒంగోలు డిఎస్‌పి యం.కిషోర్ బాబు, ఒంగోలు తాలూకా సిఐ భక్తవత్సల రెడ్డి, సింగరాయకొండ సిఐ రంగనాథ్ ఉన్నారు.

ఫిర్యాదు చేస్తున్న సుజన్‌మాదిగ

రాజ్యలక్ష్మి హయాంలో అక్రమాలపై

వారం రోజుల్లో నివేదిక ఇస్తా

ఆర్‌జెడి డాక్టర్ పద్మ శశిధర్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

డిఎంహెచ్‌ఒ డాక్టర్ ఎస్.రాజ్యలక్ష్మి హయాంలో జరిగిన అక్రమ నియామకాలు, హాస్పిటల్స్ రిజిస్ట్రేషన్లు, రెన్యువల్ విషయాలపై వారం రోజుల్లో నివేదిక ఇస్తానని వైద్య, ఆరోగ్య శాఖ ఆర్‌జెడి డాక్టర్ పద్మ శశిధర్ హామీ ఇచ్చారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి రాజ్యలక్ష్మిపై మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సుజన్ మాదిగ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వైద్య ఆరోగ్యశాఖ రీజనల్ డైరెక్టర్ రాజమండ్రికి చెందిన డాక్టర్ పద్మ శశిధర్ ఒంగోలు వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో మంగళవారం విచారణ చేపట్టారు. ఫిర్యాదారులు సుజన్ మాదిగ అక్రమాలకు సంబంధించిన రాతపూర్వకమైన స్టేట్‌మెంట్, ఆధారాలను ఆర్‌జెడికి అందజేశారు. ఈ సందర్భంగా సుజన్ మాదిగ మాట్లాడుతూ రాజ్యలక్ష్మి డిఎం,హెచ్‌ఒగా ప్రకాశం జిల్లాలో చేరిన తరువాత అక్రమ నియామకాలు, హాస్పటల్ రిజిస్ట్రేషన్ల రెన్యువల్‌లో విపరీతమైన లోపాలు ఉన్నాయన్నారు. ల్యాబ్ టెక్నీషియన్ల నియామకాలలో 30 మందిని తీసుకుంటే వారిలో 25 మంది నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగం చేస్తున్నారని, రికార్డులతో సహా సమర్పించారు. ఈ విషయమై ఆర్‌జెడి డాక్టర్ పద్మ శశిధర్ మాట్లాడుతూ వారం రోజుల్లో నివేదిక డైరెక్టర్ ఆఫ్ హెల్త్ కు సమర్పిస్తామని, ఎటువంటి అపోహలకు తావు లేకుండా, న్యాయబద్ధంగా విచారణ నివేదికను ఇస్తామని హామీ ఇచ్చారు.

తేనీరు సేవిస్తున్న చెవిరెడ్డి, అన్నా, కుందురు

వైసీపీ గెలుపునకు కృషి చేయాలి

చెవిరెడ్డి, అన్నా విజ్ఞప్తి

ప్రజాశక్తి-గిద్దలూరు

గిద్దలూరు నియోజకవర్గంలో వైసీపీ గెలుపునకు మీ వంతు కషి చేయాలని ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే అన్నా రాంబాబు నియోజకవర్గ ఆర్యవైశ్య ప్రముఖుడు, గిద్దలూరు మాజీ సర్పంచ్ శివపురం సురేంద్రకుమార్‌ను కోరారు. గిద్దలూరులో ఎమ్మెల్యే అభ్యర్థి కుందురు నాగార్జునరెడ్డితో కలిసి శివపురం సురేంద్ర కుమార్‌తో భేటీ అయ్యి.. మాట్లాడారు. నియోజకవర్గంలో తనదైన కీలక పాత్ర పోషిస్తూ ఆర్యవైశ్య ఓట్లను, గిద్దలూరు పట్టణంలోని కీలకమైన ఓట్లను వైసీపీకి వేయించి అభ్యర్థుల గెలుపునకు కషి చేయాలన్నారు. గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కుందురు నాగార్జునరెడ్డి ప్రజలందరికి అందుబాటులో ఉంటూ.. ఎప్పటికప్పుడు సమస్యలపై స్పందిస్తాడని చెప్పారు. ఎల్లప్పుడూ ఆర్యవైశ్యులకు అండగా ఉంటాడన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి నాగార్జునరెడ్డి మాట్లాడుతూ తాను అందరివాడినని, తాను ఎప్పుడూ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండటమే కాక ఆర్యవైశ్యులందరికీ తనవంతు సహకారం అందించి అండగా ఉంటానన్నారు. స్పందించిన శివపురం సురేంద్ర కుమార్ మాట్లాడుతూ తనవంతు సహకారంతో పాటు గిద్దలూరు ఆర్యవైశ్యుల సహకారం కుందురు నాగార్జునరెడ్డికి ఉండేలా కృషి చేస్తానని చెప్పారు.

అభివాదం చేస్తున్న ఇండియా వేదిక నాయకులు

బిజెపిని ఓడించి..ప్రజాస్వామ్యాన్ని రక్షించండి

కాంగ్రెస్ అభ్యర్థి పరిచయ సభలో నేతలు

ప్రజాశక్తి - కొల్లూరు

వేమూరు నియోజకవర్గం ఇండియా వేదిక కాంగ్రెస్ అభ్యర్థి బూరుగ సుబ్బారావు పరిచయ సభ స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. సభకు తోకవానిపాలెం సర్పంచి టి కృష్ణ మోహన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య మాట్లాడారు. గత పదేళ్లుగా అధికారంలో ఉన్న బిజెపి ఆంధ్ర రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందని అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపికి, రాష్ట్రంలోనూ ప్రత్యక్షంగా, పరోక్షంగా మద్దతుగా ఉన్న టిడిపి, జనసేన, వైసిపిలను ఎన్నికల్లో ఓడించి ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఇండియా వేదిక అభ్యర్థి సుబ్బారావు మాట్లాడుతూ గతంలో చంద్రబాబు, ఇప్పుడు జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని రావణ కాష్టంగా మార్చారని అన్నాక్షీరు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు నష్టపోతున్నారని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం వేమూరు నాయకులు బి ఆగస్టీన్, సిపిఎం కొల్లూరు నాయకులు, మాజీ ఎంపీపీ అమతలూరు కపానందం, సిపిఐ వేమూరు నియోజకవర్గ కన్వీనర్ సి శీను, బాలాజీ, వేమూరు నియోజకవర్గం కాంగ్రెస్ కన్వీనర్ తాడికొండ వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ కొల్లూరు మండల నాయకులు నగేష్, ఏడుకొండలు, సిపిఎం కొల్లూరు మండల నాయకులు వేములపల్లి వెంకట రామయ్య, బిఎల్‌కె ప్రసాద్, బి సుబ్బారావు, రామస్వామి, సిపిఐ మండల నాయకులు బాబిరెడ్డి ప్రభాకర్, గంట రాంబాబు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ కు అండగా ఉంటా..

టిడిపి అభ్యర్థి ఎంఎం కొండయ్య

ప్రజాశక్తి-చీరాల

కొండయ్యకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న అడ్వకేట్లు

బార్ అసోసియేషన్ సమస్యల పరిష్కారానికి కషి చేసి వారికి అండగా ఉంటానని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య అన్నారు.మంగళవారం స్థానిక కోర్టు భవనంలోని చీరాల బార్ అసోసియేషన్ సభ్యుల ఆహ్వానం మేరకు చీరాల కోర్టు ఆయన వారిని మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం వారు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశ కార్యక్రమానికి ఎంఎం కొండయ్య హాజరైయ్యారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులు పూల బుకేలతో ఆయనకు ఘన స్వాగతం పలికారు.అనంతరం పలు విషయాలు గురించి చర్చించారు.ఆయన వెంట మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు,అసోసియేషన్ అధ్యక్షులు గౌరవ రమేష్ బాబు, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసి.. అండగా ఉంటా: కరణం

ప్రజాశక్తి-చీరాల

యువకులతో చీరాల అభ్యర్థి కరణం వెంకటేష్

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తనకు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా చీరాల నియోజకవర్గంలో అవకాశం కల్పించారు కాబట్టి ప్రజలు ఆదరిస్తే అభివృద్ధి చేసి అండగా నిలబడతానని ఆ పార్టీ అభ్యర్థి కరణం వెంకటేష్ అన్నారు. చీరాల మండలం ఓడరేవు గ్రామంలో ఆ ప్రాంత నాయకులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలో సుమారు 50 కుటుంబాలు వైసీపీలో వెంకటేష్ బాబు సమక్షంలో చేరి ఆయనకు మద్దతునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిక్కి విజయ్ కుమార్(కొండబాబు), పిక్కి సామ్యేల్ (పాస్టర్), పిక్కి సంతోష్ కుమార్, మాజీ సర్పంచ్ ఎరిపిల్లి రమణ పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో వేటపాలెం మండలం దేశాయిపేట పంచాయతీలో పంచాయతీ పరిధిలో ఆనుమల్లపేట టిడిపి నుంచి సుమారు 20 కుటుంబాలు వచ్చి.. చీరాల వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ బాబు విజయానికి మద్దతు తెలి పారు. కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం, వెంకటరమణ, కోట వెంకట సుబ్బారావు, బాల శంకర్రావు తదితరులు మద్దతు తెలియజేశారు. చీరాల మునిసిపాలిటీ 19వ వార్డులోని ముస్లిములు కరణం వెంకటేష్‌బాబును కలిసి వారి సంపూర్ణ మద్దతు తెలియజేశారు.

ఎమ్మెల్సీకి జైలు శిక్ష పట్ల హర్షం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సష్టించిన దళిత యువకుల శిరోముండనం కేసులో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులకు ఎస్సీ, ఎస్టీ కోర్టు జైలు శిక్ష విధించటం పట్ల దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఒంగోలులోని తన కార్యాలయంలో జరిగిన సమావేశంలో నీలం నాగేంద్ర మాట్లాడారు. ఎస్సీ ఎస్టీ కేసులో నిందితులు నేరం నుంచి తప్పించుకునేందుకు ఎన్ని రకాలుగా ప్రయత్నిస్తారో, ఆచరణలో చూపించిన రోల్ మోడల్ కేసు శిరోముండనం కేసు అని నాగేంద్ర అభివర్ణించారు. బాధితుల సాక్ష్యాలతో ఏకీభవించిన విశాఖ ఎస్సీ ఎస్టీ కోర్టు తోట త్రిమూర్తులతో పాటు పదిమందికి 18 నెలల జైలుశిక్ష, 2 లక్షల రూపాయల జరిమానా విధించిందన్నారు.

ఆదరిస్తే..అభివృద్ధి చేస్తాం..

వైసిపి ఒంగోలు ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు చెవిరెడ్డి, బాలినేని

ప్రజాశక్తి- కొత్తపట్నం

సార్వత్రిక ఎన్నికల్లో తమను ఆదరిస్తే ఒంగోలు నియోజక వర్గాన్ని అభివద్ధి పథంలో నడిపిస్తామని వైసిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. కొత్తపట్నంలోని పెట్రోల్ బంకు వద్ద వైసిపి నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ తనను గెలిపిస్తే ఒంగోలు నియోజకవర్గాన్ని, ప్రకాశం జిల్లాను అభివద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు. ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కొత్తపట్నం మండలం వైసిపికి గుండెకాయ లాంటిదని తెలిపారు. గత ఎన్నికలలో మెజార్టీ వచ్చి మెజార్టీ కంటే ఈ సారి అత్యధిక మెజార్టీ తీసుకురావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆళ్ల రవీందర్ రెడ్డి, పిడిసిసి బ్యాంకు మాజీ చైర్మన్ మాదాసి వెంకయ్య, మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న ,కొత్తపట్నం ఎంపిపి లంకపోతు అంజిరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ డాక్టర్ రాఘవ , జడ్‌పిటిసి లక్ష్మి శారద ,మత్స్యశాఖ డైరెక్టర్ సుమతి, వైసిపి నాయకులు గోపాల్‌రెడ్డి, విఆర్‌సి రెడ్డి, గొర్రెపాటి శ్రీను, పురిని పద్మ, సర్పంచులు, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్ కుటుంబానికి విధేయుడిని..

ఒంగోలు సబర్బన్: తాను వైఎస్ కుటుంబానికి విధేయుడినని, వైఎస్ కుటుంబం కోసం వారి వెంటనే నడుస్తున్నానని, రానున్న ఎన్నికల్లో తనను ఆదరిస్తే అందరికీ అందుబాటులో ఉంటానని వైసిపి ఒంగోలు ఎంపీ అభ్యర్థి చేవిరెడ్డి బాస్కర్‌రెడ్డి అన్నారు. ఒంగోలు టౌన్, రూరల్ మండలాల వైసిపి కార్యకర్తలతో చేవిరెడ్డి బాస్కర్‌రెడ్డి పరిచయ కార్యక్రమం మంగళవారం రాత్రి స్థానిక ఎ1 ఫంక్షన్ హాలు ఎదురుగా ఉన్న ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరిగింది. కార్యక్రమంలో చెవిరెడ్డి మాట్లాడుతూ ఐదేళ్లకోసారి పార్టీ మారే వ్యక్తిని తాను కాదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఏది చెబితే అది చేయడానికి తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానన్నారు. ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తాను సౌమ్యుడిని అని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎప్పుడు కితాబిస్తుంటాడని గుర్తు చేస్తుకున్నారు. దాన్ని ఆసరా చేసుకొని సమతానగర్‌లో తన కోడలి ఎన్నికల ప్రచారాన్ని అడ్డుకొని, టిడిపి వాళ్లు నానా భీభత్సం సృష్టించారని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ వాళ్లు ఎర్రబుక్, తెల్లబుక్ అంటున్నారని, కానీ తనకు అన్నీ ఎప్పుడు మైండ్‌లో ఉంటాయని వ్యాఖ్యానించారు. ఎప్పుడు ఏంచేయాలో తనకు తెలుసని, కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటానని హామి ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి, కొండపి వైసిపి అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు, మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి, కనిగిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ, యర్రగొండపాలెం వైసిపి అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, డిప్యూటి మేయర్లు వేమూరి బుజ్జి, వెలనాటి మాధవరావు, ఒడా చైర్మన్ శింగరాజు మీనాకుమారి, వైసిపి నగర అధ్యక్షులు కటారి శంకర్, ట్రేడ్ యూనియన్ నగర అధ్యక్షులు పుచ్చకాయల గోవర్ధన్ రెడ్డి, యువజన విభాగం నాయకులు గంటా రాము, తదితరులు పాల్గొన్నారు.

ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించండి

- బిజెపి, మిత్రపక్షాలను ఓడించండి
- సమావేశంలో ఎస్‌కెఎం, కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపు
- ఒంగోలులో కాగడాల ప్రదర్శన

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతూ ప్రజలను నానా ఇబ్బందులు పెడుతున్న బిజెపి ప్రభుత్వాన్ని, రాష్ట్రంలో ఆ పార్టీకి మద్దతు ఇస్తున్న వైసిపి- టిడిపి- జనసేన పార్టీలను ఎన్నికలలో ఓడించాలని సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్య వేదిక నాయకులు పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధి కోసం పాటుపడే ఇండియా వేదిక అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్యవేదిక, రైతు కూలి వ్యవసాయ, కౌలు రైతు సంఘాలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో మంగవారం ఒంగోలు ప్రెస్ క్లబ్‌లో సమావేశం జరిగింది. సమావేశానికి అధ్యక్షత వహించిన సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్లకు దోచి పెడుతుందని విమర్శించారు. బిజెపి, మిత్రపక్ష పార్టీలను ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి.బాలకోటయ్య, ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి.హనుమారెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాసులు, ఏఐటియుసి నాయకులు ఎస్‌డి సర్దార్, పివిఆర్ చౌదరి, కె.అరుణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకర్ రెడ్డి, సిపిఐ(ఎంఎల్) జిల్లా నాయకురాలు ఎస్.లలిత కుమారి ప్రసంగించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ తరపున ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బిఆర్ గౌస్, కొండపి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీపతి సతీష్‌ను పరిచయం చేసి వారి గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఒంగోలు కలెక్టరేట్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద కాగడాల ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో సిఐటియు ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు పెంట్యాల హనుమంతరావు, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి ఆర్.వెంకట్రావు, సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు, కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు పాల్గొన్నారు.

వ్యవస్థలను నాశనం చేసిన జగన్‌రెడ్డి

- అభివృద్ధికి పట్టం కట్టండి
- విశ్రాంత ఉద్యోగులను కోరిన దామచర్ల

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ సమావేశంలో దామచర్ల జనార్ధన్

రాష్ట్రంలో వ్యవస్థను జగన్ రెడ్డి నాశనం చేశారని, సమర్ధవంతమైన పాలన అందించాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపించాలని బిజెపి-టిడిపి- జనసేన పార్టీ కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధనరావు కోరారు. స్థానిక ఆస్టోనా ఫంక్షన్ హాలులో విశ్రాంత ఉద్యోగులతో ఆత్మీయ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కుంటుపడ్డాయన్నారు. రాష్ట్రంలోని వ్యవస్థలను జగన్ రెడ్డి నాశనం చేశారన్నారు. అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ తీరుతో నానా ఇబ్బందులు పడ్డారన్నారు. రాష్ట్రంలో పనిచేస్తున్న ఒకటో తేదీ నాటికి ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షన్‌దార్లకు జీతాలు, పెన్షన్లు ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. అవినీతి, అక్రమాలు ప్రశ్నించిన వారిపై వైసిపి ప్రభుత్వం కేసులు బనాయించి జైళ్ళ పాలు చేసిందన్నారు. రాష్ట్రం అభివృద్ధికి ఒక్క పరిశ్రమ ఏర్పాటు చేయలేదని, పలు పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయాయన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే సమర్ధవంతుడైన నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమన్నారు. టిడిపి హయాంలోనే ప్రభుత్వ ఉద్యోగులతో పాటు, విశ్రాంత ఉద్యోగులకు అనేక పథకాలు చేపట్టాయన్నారు. ఒంగోలు నియోజకవర్గంలో ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి అరాచకాలకు అంతే లేకుండా పోతుందన్నారు. 40-50 మందిని డబ్బులిచ్చి పోషిస్తున్నారని విమర్శించారు. కూటమి అభ్యర్థిగా తనను, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులు రెడ్డిని గెలిపించాలని కోరారు. విశ్రాంత ఉద్యోగులకు ఎలాంటి కష్టం వచ్చినా తాను ముందు ఉంటానని, కూటమి అభ్యర్థులను ఆశీర్వదించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో టిడిపి ఒంగోలు అసెంబ్లీ పరిశీలకులు ఇనుకొండ సుబ్రహ్మణ్యం, టిడిపి మంత్రి శ్రీనివాసరావు, వై.శశికాంత్ భూషణ్, ఏబిఎం డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ సింగ్ మాస్టర్ పాల్గొన్నారు.